ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Reg H 309
Phone Editorial—72127
Office—Three Lines—72126

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ గోరాశాస్త్రి

ఉదయం **

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి

క్లాసిఫైడ్	249 సెం మీ వరకు	సెం మీ 11	2–00
కాంట్రాక్టు	250 సెం మీ 12 కాలంకు		2–00
కంపెనీ టెండర్లు కోటేషన్లు			4–00

కంపెనీ అధ్యక్షోపన్యాసాలు (పేర్ లార్జ్ అదనం)

వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్
ఆంధ్రభూమి సికింద్రాబాద్ (ఆం ప్ర)

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక చిరునామాలు	పోస్టు ద్వారా	ఎమోషం ద్వారా
ఒక కాలం	8–75	4–25	4–90
మూడు కాలంకు	11–00	13–00	14–50
అర్ధ సంవత్సరానికి	21–50	25–50	28–50
సంవత్సరానికి	42–00	50–00	56–00

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రభూమి సికింద్రాబాద్ (ఆం ప్ర)

సంపుటి 9 సంచిక 83 * సికిందరాబాద్ 24—12—1968 మంగళవారం * 6 పేజీలు 12 పైసలు

అత్యవసరసర్వీసులబిల్లు నిరోధానికిరాజ్యసభలో విఫలయత్నం

గంటలతరబడి వాదోపవాదాలు: తదుపరి ప్రతిపక్షాల వాకౌట్

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 (పిటిఐ)

అత్యవసర సర్వీసుల పరిరక్షణ బిల్లుపై చర్చను నిరోధించడానికి ప్రతిపక్ష సభ్యులు నేటి రాజ్యసభలో గంటలతరబడి ధర్మసందేహాల పరంపరంతో రాజ్యాంగ విరుద్ధమనే వాదనతో సభా నిబంధనల రీత్యా అభ్యంతరాలతో వివిధ విధాలుగా చేసిన యత్నాలవల్ల చెలరేగిన గందరగోళం వాకౌట్‌తో పరాకాష్ఠ నందుకొన్నది.

జనసంఘ, స్వతంత్రపార్టీల సభ్యులతోపాటు మిగిలిన ప్రతిపక్ష సభ్యులు యావన్మంది వాకౌట్ చేసారు.

గత సెప్టెంబర్ 19న కేంద్రోద్యోగుల సమ్మె సందర్భంలో ప్రభుత్వం జారీ చేసిన అత్యవసర సర్వీసుల పరిరక్షణ ఆర్డినెన్సుపట్ల సభ అనుమతి తెలుపాలని కోరగా తీర్మానాన్ని ప్రవేశపెట్టవలసిందని జనసంఘ సభ్యుడు శ్రీ ఎస్. ఎస్. ఖండారిని సభకు అధ్యక్షతవహించిన శ్రీమతి వయొలెట్ ఆల్వా కోరడంతో రభస ప్రారంభమైనది.

ఆర్డినెన్స్‌స్థానే ఈబిల్లును ప్రవేశపెట్టడం జరుగుతున్నదనీ, నేడు ఆర్డినెన్స్ లేదనీ, అందుచేత దానికై చర్చ జరగడానికి వీలు లేదనీ ఆర్డినెన్స్‌పట్ల రాజ్యసభ అనుమతి తెలిపేవరకూ, అప్పటికి లోక్‌సభ సమావేశం వాయిదా పడినందున ఆ పనికు దానిని పంపే అవకాశంలేదని శ్రీ భూపేశ్ గుప్త అన్నారు.

శ్రీ ఖండారీ తీర్మానాన్ని, బిల్లును కలిపి చర్చించాలని శ్రీమతి ఆల్వా రూలింగ్ ఇచ్చినప్పటికీ ఆ వివాదంపై రెండు గంటలసేపుతరగనర్థకరంగా జరిగిన సభ నిర్ణయానికి రాలేకపోయింది.

ఈ రూలింగ్ ప్రతిపాదనకి సంతృప్తి కలిగించలేదు. సమావేశం బుధగంటల తర్వాత కూడా కొనసాగించాలనే తీర్మానమేదీ లేదని శ్రీ భూపేశ్ గుప్త అన్నారు. తీర్మానాన్ని బిల్లును కలిపి చర్చించాలని ముందుగానే పథకం వేసుకొన్నట్టు కనిపిస్తున్నదనీ సభకు అధ్యక్షత వహిస్తున్నవారు పక్షపాతంతో వ్యవహరిస్తున్నారనీ ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ జి. మురహరి అన్నారు.

శ్రీ భూపేశ్ గుప్త కోరినట్టుగా ఈ సమస్యను వోటింగ్ ద్వారా పరిష్కరించడం జరగింది. అంతట బిల్లు సు ప్రవేశపెట్టడానికి దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ వి.సి. శుక్లా ఉద్యుక్తులైనారు.

ఈ శాసనం ద్వారా చేపట్టదలచిన అధికారాలేవైనా, అపరిమితమైనవి కాదనీ, పార్లమెంటు ఆమోదమనే పరిమితికి అవిలోబడి ఉంటాయనీ బిల్లును ప్రవేశపెడుతూ శ్రీ శుక్లా అన్నారు.

ఈ బిల్లుద్వారా ప్రభుత్వం అసాధారణమైన అధికారాలను చేపడుతున్నదనడం పూర్తిగా తప్పు అనీ, సమ్మెహక్కును తొలగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికిలేదనీ "ప్రభుత్వోద్యోగుల విషయంలో రాజకీయ కోర్కెలు ఉండరాదని మాకు కోరుతున్నామనీ" శ్రీ శుక్లా అన్నారు.

ప్రభుత్వోద్యోగుల సంఘాల నాయకులు అక్రమంగా ప్రవర్తించినపక్షంలో ఈ బిల్లు నిబంధనలను వినియోగించవలసిన అగత్యమే ఉండదని ఆయన వాదించారు. ఈ బిల్లు నిబంధనలను దుర్వినియోగం చేసే సంకల్పం ప్రభుత్వానికిలేదనీ అది అమలులోఉండే కాలపరిమితిని లోగడ తలపెట్టిన ఐదేండ్లనుండి మూడేండ్లకు తగ్గించడమే దానికి నిదర్శనమనీ ఆయన అన్నారు.

ప్రతిపక్షాలవారు ప్రభుత్వోద్యోగుల పట్ల తమకు సానుభూతి ఉన్నట్టు ప్రదర్శించడానికి చేస్తున్న ప్రదర్శన దయనీయంగా ఉన్నదని మంత్రి అన్నారు.

అంతకు ముందు వాదోపవాదాల దశలో శ్రీ భూపేశ్ గుప్త అధ్యంతరం లేవనెత్తిన వెంటనే ప్రసంగిస్తూ శ్రీ ఖండారీ తీర్మానంలోని ఆర్డినెన్స్ దానిస్థానే వచ్చినట్లు బిల్లు పైకి వస్తుందనీ, ఆర్డినెన్సు ఉపసంహరణ జరగలేదని జనసంఘ సభ్యుడు శ్రీ డి. ఇంద్రజీత్ వాదించారు. శ్రీ బిల్లును కూడా ఆ వాదాన్ని సమర్థించారు.

శ్రీ ఖండారీ తీర్మానాన్ని మాత్రమే

(మిగతా నీవ పేజీలో)

ఫరాకా బరాజ్ స్తంభాలకు బీటులు

కలకత్తా, డిసెంబర్ 23 (యుఎన్ఐ)

ఫరాకా బరాజ్ స్తంభాలలో 11 స్తంభాలు పీటలు వేసినట్టు నేడు ఇక్కడ అధికారవర్గాలద్వారా తెలిసినది.

బరాజ్ నిర్మాణం పూర్తయినప్పుడు మొత్తం 108 స్తంభాలు ఉంటాయి.

ఈ పగుళ్ళవల్ల బరాజ్‌కు ముప్పు సంభవిస్తుందనే అంశం, సాంకేతిక నిపుణులబృందం పర్యేసెల ప్రారంభంలో తనిఖీచేసిన తర్వాత నిర్ణయం కాగలదని అధికారవర్గాలవారు చెప్పారు.

బరాజ్ వద్దఉండి, నిర్మాణ కార్యకలాపాలకు పర్యవేక్షణ వహిస్తున్న ఇంజనీర్లు, ఆ పగుళ్ళు పెద్దవి అవుతున్నాయా అని గమనిస్తున్నారు.

పగుళ్ళకు స్తంభాల నిర్మాణంలోనే తీవ్రమైన లోపాలు కారణమని నిర్ధారణ అయితే, పీటలు వేసిఉన్న స్తంభాలను పడగొట్టి వాటిస్థానే కొత్త స్తంభాలను నిర్మించడం అవసరమని అంటున్నారు.

బిర్లాసంస్థలకు మరి 9 లైసెన్సులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23

బిర్లాసంస్థలకు మరి తొమ్మిది పరిశ్రమల స్థాపనకై 1967ను డిగత అక్టోబర్ వరకు లైసెన్సులు జారీఅయినట్టు పారిశ్రామిక అభివృద్ధి శాఖామంత్రి శ్రీఫక్రుద్దీన్ అలీఅహమద్ నేడు రాజ్యసభలో పేర్కొన్నారు.

చంద్రుని కక్ష్యలోకి నేడే తొలి యాత్రికుల ప్రవేశం

కేప్‌కెన్నడీ, డిసెంబర్ 23 (రాయిటర్)

గ్రహాంతర పరిశీలనలోకి "అపోలో 8" వయనమైన తొలి యాత్రికులు భూమి నుండి 164 వేల మైళ్ళ దూరానికి చేరుకొన్నారు క్రిస్మస్ పండుగనాడు చంద్రగ్రహం చుట్టూ ప్రదక్షిణంచేసి రాయితిగి భూమండలానికి ప్రయాణ మౌతారు.

అగంతరోపరిలో వయసిస్తున్న తమ రోదసీ నౌకకు అంతరిక్షయాత్రికులలో ఫ్రాంక్ బోర్మన్, జేమ్స్ లోవెల్, విలియం అండర్స్ వంతులవారిగా సారథ్యం వహిస్తున్నారు. "చంద్రమండల పరిభ్రమణానికి అవకాశాలు మంగళంగానే కనిపిస్తున్నవి" అని ఈ ప్రయోగానికి కంట్రోలర్ అయిన గ్లిన్ లూనీ అన్నారు.

భూమ్యాకర్షణ ప్రభావంనుండి మరింత దూరానికి పోతున్న కొద్దీ చంద్రగ్రహం ఆకర్షణ పరిధిలోకి వేగాతి చెందుకొంటుంది

చంద్రమండలం చుట్టూ 10 సార్లు ప్రదక్షిణాలలో ఆగ్రహవాసిగతులఘోటాలు తీయడం ఈప్రయోగ లక్ష్యాలలో ముఖ్యమైనది.

చంద్ర మండల యాత్రికుల దృశ్యాలను "అపోలో 8"లోని టెలివిజన్ కెమెరాలు ఒక పర్యాయంఇప్పటికే భూమికి ప్రసారం చేశారు. ఈ యాత్రి మరోసారి ప్రసారం భూమికి వస్తుంది.

బెలదిల్లా ఇనుపగనుల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి లక్షన్నరఖర్చు

అతిథులుఒక్కొకరి భోజనానికైనలభై ఏడున్నర పంతున వ్యయం అయిన ఉదంతం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 (యుఎన్ఐ)

బెలదిల్లా ఇనుపగనుల పథకం ప్రారంభోత్సవం సందర్భంలో ఏర్పాటు చేసిన విందులో అతిథులకు ఒక్కొక్కరికి రూపాయలు ఏడున్నర రూపాయల వంతున మధ్యాహ్నభోజనం కార్పొరేషన్ జాతీయ కార్పొరేషన్ ప్రజాధనాన్ని వృథాగా ఖర్చు చేసి దుబారా పనులు చేసిన సభ్యులు చేసిన ఆరోపణలపట్ల ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించారు.

గతడిసెంబర్ 10వ తేదీన ఒకేరోజు ఈ ప్రారంభోత్సవాలకు లక్షయాభై వేల రూపాయలకుపైగా అయినట్టు కనిపిస్తున్నదనీ, ఆర్థికశాఖ ఉపసంఘం ఉపసంఘం చేసిన పరిశీలనలో ఉక్కుపరిశ్రమ,గనులశాఖ సహాయమంత్రి శ్రీ విసి నేతి సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ అన్నారు.

ఈ ప్రారంభోత్సవానికి ప్రముఖులైన అతిథులను తీసుకు వచ్చేందుకు ఆకాశమార్గాన ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ నుండి అద్దెకు తీసుకొన్నారనీ అయన అన్నారు. గనుందుర్తులో ఏర్పాటు చేసిన విందులో ఒక్కొక్కరి భోజనానికి 47 రూపాయల 78 పైసల వంతున ఖర్చు అయినదనీ సభ్యులు అరోపిస్తున్నట్టుగా ఒక్కొక్క అతిథి భోజనానికి ఖర్చు 58 రూపాయలు కాదని మంత్రి అన్నారు. 500 మైళ్ళ మార్గంలోని విశాఖపట్నంనుండి పర్సోటాల్ యజమాని అక్కడ విందుకు పిలిచారనీ, ఢిల్లీలోని కొన్ని ప్రముఖ హోటళ్ళు ఒక్కపూట భోజనానికి 40 రూపాయల వంతున తీసుకొంటున్నాయనీ మంత్రి వివరించారు అయితే ఖర్చు ఎక్కువే అనే విమర్శను అయన ఒప్పుకొన్నారు.

57 మందితోకూడిన జపాన్ ప్రతినిధి వర్గం ప్రారంభోత్సవానికి హాజరైనదనీ, వారిని సముచితంగా సత్కరించవలసిన్నదనీ భావించినందుకు కలిగిన 48 లక్షల రూపాయల మొత్తం ప్రభుత్వాన్ని ఆర్థికసమస్యలు ఎదుర్కొన్నప్పుడు ప్రారంభోత్సవం ఖర్చు ఎక్కువేమి కాదని అయిన అన్నారు

మధ్యప్రదేశ్‌లోని అతిథులకు అచ్చినంతనే ఖర్చు పెరిగిందా అని ప్రశ్నించగా అట్టిదేమీ జరగలేదని మంత్రి అన్నారు.

వారికి వడ్డించిన వంటకాలేమిటని ప్రశ్నించగా తనకు తెలియదని ఆయన అన్నారు.

నగర మునిసిపల్ ఎన్నికలలోతొలిసారిగా రిపబ్లికన్‌పార్టీ పోటీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ డిసెంబర్ 23

వచ్చే మార్చి నెలలో జరుగనున్న నగర మునిసిపల్ ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ పోటీచేయనున్నట్టు ప్రకటించింది. కాంగ్రెస్ తప్ప మిగిలిన అన్ని పార్టీలతోను ఎన్నికల పొత్తులకు సిద్ధంగా ఉన్నట్టు పార్టీ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ పి. ఇంద్ర ఉపాధ్యక్షులు సి.కె. గోపాల్ శ్రీ ప్రకటించారు. శ్రీ మీ ఈ తీర్మానాలు సమర్పించారు.

"పూర్బో నౌక" సిబ్బంది విడుదల

గూఢచారి నేరం ఒప్పుకొంటూ పత్రంపై అమెరికా ప్రతినిధి సంతకం: బూటకమేనని డీసీరన్స్ ప్రకటన

పాన్‌మున్‌జామ్(కొరియాయుద్ధవిరమణ రేఖపై గల గ్రామం), డిసెంబర్ 28 (రాయిటర్)

ఉత్తర కొరియన్లు స్వాధీనపరుచుకొన్న అమెరికన్ గూఢచారి నౌక "పూర్బో"లో నిబ్బంది 82 మంది !! నేలల నిర్బంధం అనంతరం నేడు విడుదలైనారు.

ఉత్తర-దక్షిణ కొరియాలమధ్య సరిహద్దువద్ద ఉన్న "తిరుగు ప్రయాణానికి ఆస్కారంలేని వంతెన" (దే బ్రిడ్జ్ ఆఫ్ నో రిటరన్) మీదుగా మందహాసవదనాలతో వారు నడచివచ్చారు.

నేటికి సరిగా 11 నెలల క్రితం "పూర్బో" నౌక తమతీరం జలాలలోకి అతిక్రమించి గూఢచారి కార్యకలాపాలు జరుపుతుండగా ఉత్తరకొరియన్లు స్వాధీనపరుచుకొన్నారు. నౌక సుతారాముస్వాధీనపరుచుకొంటుండగా ఘర్షణలో మరణించిన అమెరికన్ మృతదేహాన్ని కూడా ఉత్తర కొరియా నేట అమెరికన్లకు అప్పగించినది. మిగిలిన 82 మంది నీలపు దుస్తులు ధరించివచ్చారు.

పాన్‌మున్‌జామ్‌వద్ద జరిగిన చర్చలలో అమెరికా ప్రతినిధులు తమ నౌక గూఢచారి చర్య జరిపినట్టు ఒప్పుకొన్నందుకు ఉత్తర కొరియన్లు అమెరికన్ ఖైదీలను విడుదల చేశారు. అయితే ఉత్తర కొరియన్లకు సంతృప్తి కలిగించి పూర్బో నిబ్బంది విడుదలను సానుకూలపరిచేందుకు మాత్రమే తమ ప్రతినిధులు సేరాన్ని ఒప్పుకున్నారనీ, తమ ప్రతినిధి సంతకం చేసిన పత్రం విలువలేని పత్రం అనీ అమెరికానిబేధాగమంత్రి డీన్ రస్క్ వాషింగ్టన్‌లో పత్రికటించారు.

పాన్‌మున్‌జామ్ చర్చలలోపాల్గొన్న అమెరికన్ మేజర్ జనరల్ గిల్బర్ట్ వుడ్ వర్డ్ ఉత్తర కొరియన్లకు ఇలా చెప్పారు: "పూర్బో నిబ్బంది విడుదల కొరకై నా చేనీ పత్రం పై సంతకం చేస్తాను".

అమెరికా ఉత్తరకొరియా ప్రతినిధులు ఉభయులు ఆ పత్రంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం గురించి అమెరికను నిర్లక్ష్య గడువుకన్నా ముందే ప్రకటించినందున ఖైదీల విడుదల అరిగంట ఆలస్యమైనది.

తమ కుటుంబాలను కలుసుకోవడానికి విడుదలచేసినందుకు ఉత్తరకొరియా ప్రభుత్వానికి ప్రజలకు కృతజ్ఞత తెలుపుతూ పూర్బో అధికారి నిబ్బంది లేఖ వ్రాశారు.

పూర్బో నిబ్బంది యావన్మందీకలసి పంపిన ఆ లేఖలో ఇంకా యీలా ఉన్నది: "పూర్బో" నౌక ప్రధానాధికారి అయ సేను తదితర అధికారులు, నిబ్బంది కొరియా ప్రజలపట్ల చేసిన ఘోర అపరాధాలను మన్నించి మా కుటుంబాలను తిరిగి కలుసుకొనేందుకు వీలుగా మమ్ములను విడుదలచేసినందుకు నిర్బంధంలో ఉంచిన శాలలో మాపట్ల మానవతా కారుణ్యం చూపినందుకు ఉత్తర కొరియా ప్రభుత్వానికి, ప్రజలకు మేము కృతజ్ఞత తెలుపుతున్నాము.

మేము గూఢచారి చర్యలు జరుపుతుండగా పట్టుబడిన నేరస్థులం అని కూడా వారా లేఖలో తెలిపారనిఉత్తర కొరియా వార్తా సంస్థ పేర్కొంటున్నది.

తాము అమెరికా ప్రభుత్వ దురాక్రమణ విధానాలకై ఉద్దేశించిన చర్యలలో పాల్గొన్నామని వారు అందులో ఒప్పుకొన్నారు.

విడుదలైన వెంటనేవారినిబస్సులలో అక్కడి నాలుగుమైళ్ళ దూరంలోఉన్న అమెరికా సైనిక శిబిరానికి తీసుకు వెళ్ళారు. వెంటనే వారికి భోజనాలు ఏర్పాటైనవి.

వచ్చే ఐదేళ్ళలో మరి 20 లక్షల ఎకరాల భూమికి నీటి సౌకర్యం

భూమి తనఖా బ్యాంకు ప్రతినిధుల సభలో ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 23

1978 సంవత్సరంలో రాష్ట్రంలో అదనంగా 20 లక్షల ఎకరాల భూమి సేద్యానికి నీటి పారుదల సౌకర్యాలు సమకూర్చాలని లక్ష్యం నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ప్రాథమిక భూమి తనఖా బ్యాంకుల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి నేడు పై వివరంగా చెప్పారు.

దేశానికి అవసరమైన ఆహార ధాన్యాలు ఉత్పత్తిచేసే పరిస్థితి సంపాదించిన రాష్ట్రంగా ఉన్నదనీ, సేద్యానికి అవసరమైన నీటి పారుదల ఏర్పాటు సమకూర్చే విషయంలో ప్రభుత్వం శక్తివంచనలేకుండా కృషి చేస్తున్నదనీ, భూమిని సేద్యానికి చేసే అభివృద్ధి చేసే విషయంలో రైతులకు తోడ్పడి కృషిచేసే బాధ్యత ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులదని ముఖ్యమంత్రి అన్నారు.

గత పదేళ్ల కాలంలో అదనంగా పది లక్షల ఎకరాల భూమి సేద్యానికి నీటి పారుదల సౌకర్యాలు సమకూర్చడం జరిగినదనీ, మరికొంత కాలంలో మరో 20 లక్షల ఎకరాలకైనా నీటి సరఫరా సమకూర్చవలసి ఉంటుంది ఇదేమాత్రం సులభమైనపనికాదు. ఇప్పటికీ ప్రభుత్వమూ, బ్యాంకులూ కలసి ఈ లక్ష్యాన్ని సాధించి తీరవలసినదేనని ఆయన అన్నారు.

రుణాలకై వచ్చే దరఖాస్తులు పరిశీలించడంలో, నియమాలను కఠినంగా పాటించి భూమివిలువలనుబట్టిమాత్రమే రుణాలివ్వడం కంటె రైతు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని భూమి తనఖా బ్యాంకుల పాలకులకు ముఖ్యమంత్రి సలహా ఇచ్చారు.

ప్రాంతీయాభివృద్ధి కార్యక్రమాల కోసం వ్యవసాయ రంగానికి వాస్తవ కార్పొరేషన్ ను డిరుణం పొందడానికి అవసరమైన పరిశీలనం నిశ్శాంతం మొత్తాన్ని ప్రభుత్వం స్వయంగా చెల్లించే విషయం పరిశీలిస్తామనీ, అయితే ఏ ప్రయోజనాల కోసం ఈ మొత్తాన్ని మంజూరు చేస్తారో ఆ ప్రయోజనం కోసం మంజూరైన మొత్తం పూర్తిగా వినియోగించేట్టు బ్యాంకులు చూడాలని ముఖ్యమంత్రి అన్నారు.

సహకార శాఖ మంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డి ప్రసంగిస్తూ రైతులకు అవసరమైన సలహాలు, సహాయం అందజేయాలంటే అందజేయడానికి ఇచ్చిన ధనం సద్వ్యయంగా వినియోగపడేట్టు చూడాలనే బ్యాంకులలో ఇంజనీరింగ్ విభాగం నెలకొల్పాలని చెప్పారు.

భూముల విలువ తిరిగి మదింపు చేసి ఈ విలువ ఆధారంగా రుణాలు ఇవ్వాలని ఆయన సూచించారు. దరఖాస్తుల పరిశీలన వ్యవధిని ఆరు వారాలకు తగ్గించామనీ అవసరమైతే ఈ వ్యవధిని ఇంకా తగ్గించి రైతుకు సకాలంలో సహాయం చేయాలని శ్రీవిజయభాస్కర రెడ్డి అన్నారు.

కేంద్ర బ్యాంకు అధ్యక్షుడు శ్రీ కాసు వెంకటరెడ్డి ప్రసంగిస్తూ కాలువగవ ప్రణాళికా కాలంలో వివిధ పథకాలకు పెట్టుబడి పెట్టడానికి ఈ బ్యాంకులకు 150 కోట్ల రూపాయలు అవసరమవుతాయని చెప్పారు.

ఈ పదాది ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులకు ఇచ్చిన మొత్తంలోను ఇంకా పూర్తిగా వినియోగించనందున పదికోట్ల రూపాయలుమిగిలిపోయినదని పథకం మూడులక్షలలో ఈమొత్తాన్ని వినియోగించు కోవలసి ఉంటుందని ఆయన అన్నారు.

డాక్టరేట్ పొందిన అంధుడు

పాట్నా, డిసెంబర్ 23 (పి.టి.ఐ)

శ్రీధరప్రసాద్ మిశ్రాఅనే అంధుడు రాజకీయ శాస్త్రంలో పి.హెచ్.డి. పట్టం పొందారు. అంతటి ఘనత సాధించిన తొలి అంధుడు శ్రీ మిశ్రాయేనని పేర్కొనవలసి ఉన్నది. పౌరహక్కులు "భారత జాతీయ కాంగ్రెస్"అనే అంశంపై ఆయన థీసిస్‌సమర్పించారు.

మావో చిత్రం లేకుండా మార్క్సిస్టు మహాసభ

కృష్ణపిళ్ళైనగర్, కొచ్చిన్, డిసెంబర్ 28

నేడు ఇక్కడ ప్రారంభమైన మార్క్సిస్టుపార్టీ జాతీయ మహాసభల వేదికపై ఎక్కడా మావో చిత్రం లేదు. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్ స్టాలిన్ల ఫొటోలను మాత్రమే వేదికపై అమర్చారు.

ఈ ఫొటోలమధ్య కేరళలో కమ్యూనిస్టుపార్టీ వ్యవస్థాపకుడు నిర్మాత కృష్ణపిళ్ళై చిత్రాన్ని నిలిపినారు.

తాటి ఆకులతో కప్పిన పెద్ద పూరిపాకలో సమావేశాలు ప్రారంభమైనవి.

ఉగ్రవాదుల చర్యలు వివేకరహితమని గోపాలన్ విమర్శ

మార్క్సిస్టుపార్టి 8వ మహాసభలు ప్రారంభం

కృష్ణపిళ్ళైనగర్, కొచ్చిన్.

డిసెంబర్ 23

దేశంలోని భూస్వామ్య బూర్జువా శక్తులు స్వార్థపరశక్తులు కేంద్ర ప్రభుత్వంపై మార్క్సిస్టుపార్టీపై దాడికి పూనుకున్నాయనీ కేరళ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి మార్క్సిస్టుపార్టీని నిషేధించడానికి కుట్రచేస్తున్నాయని శ్రీ ఎ.కె.గోపాలన్ విమర్శించారు.

నేడు ఇక్కడప్రారంభమైన కమ్యూనిస్టుపార్టీ ఎనిమిది మహాసభలలో స్వాగతోపన్యాసమిస్తూ ఆయన పై విధంగా విమర్శించారు.

భారత కార్మికవర్గానికి నాయకత్వం వహించగల ఏకైక పార్టీ కావడంవల్ల దేశాన్ని నిజమైన జనతంత్ర ప్రజాస్వామ్య పథంలో పోవలిసిన పథంలో నడిపించగలపార్టీ అయినందు వల్ల స్వార్థ పరులు తమ పార్టీపై దాడి

(మిగతా 4వ పేజీలో)

ప్రభుత్వడాక్టర్ల ప్రైవేటు ప్రాక్టీసు నిషేధానికి కేంద్రం ఆమోదం

హైదరాబాద్, డిసెంబర్ 23(పి.టి.ఐ)

ప్రభుత్వడాక్టర్ల ప్రయివేటుప్రాక్టీసును నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాన్ని కేంద్రప్రభుత్వం ఆమోదించింది.

నిషేధం గత నవంబరు 1 నుండి అమలులోనికి వచ్చింది.

మాజీ హైదరాబాద్ ప్రభుత్వం నియమించిన డాక్టర్లతో సహా కొందరు వైద్యశాఖాధికారులు నిషేధపుటుత్తర్వును హైకోర్టులో సవాల్ చేశారు.

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కేంద్రప్రభుత్వ పూర్వాపరాలను మదిని పొందలేదన్నది వారుచూపెట్టిన కారణాలలో ఒకటి.

ఈ కారణం ఆధారంగా హైకోర్టు నిషేధపుటుత్తర్వును రద్దుచేయడం తో రాష్ట్రప్రభుత్వం పథకాన్ని కేంద్ర ఆమోదంకోసం పంపింది.

లారీబావిలో పడి ఇద్దరు వ్యక్తుల మృతి

నగర సమీపంలో కర్మన్ ఘాట్ వద్ద దుస్సంఘటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 28

డ్రైవరు క్లీనరుతోసహా ఏడు మంది గల ఒక లారీ ఇక్కడికి 10 మైళ్ళ దూరంలో కర్మన్‌ఘాట్ వద్ద 100 అడుగులలోతు బావిలో పడిపోగా ఇద్దరు వ్యక్తులు మరణించారు.

లారీ ఇవాళ సాయంత్రం 7–45 గంటలకు సంగారెడ్డిపేట్ నగరానికివస్తుండగాఈ ప్రమాదంసంభవించింది. బావిలో నగంవరకు నీళ్ళున్నాయి.

డ్రైవరు, క్లీనరుతోసహా అయిదుగురిని ఇవతలికి తీసి ఉస్మానియా ఆస్పత్రికి తీసుకు వెళ్ళారు. వారికి ప్రమాదా వస్థ గడిచినట్టు తెలియవచ్చింది.

సమాచారం తెలియడంతో గౌరీ గూడా స్టేషన్ అగ్నిమాపక దళాధికారి శ్రీ హనుమంతరావు నిబ్బందితో ప్రమాద స్థలానికిచేరుకున్నారు. చీకటిగా ఉండడంవల్ల తక్కిన ఇద్దరిని తీయడం సాధ్యపడలేదు. వెళ్ళవారిన తరువాత క్రేయిన్ సహాయంతో లారీని బయటకు లాగి తక్కిన ఇద్దరి మృతదేహాలను తీయడం సాధ్యపడుతుంది.

లారీ డ్రైవరుతప్ప మిగతావారు ఉన్నాడనీ, వారు అక్కడికక్కడే మరణించినట్టు తెలియవస్తున్నది. [illegible] తీసుకువస్తున్నారు.

పంచాంగం

మంగళవారం, డిసెంబర్ 24

స్వస్తిశ్రీ చాంద్రమాన కీలకనామ సంవత్సర పుష్యశుక్ల పంచమి ఉదయం గం 8-59 నిల వరకు. తదుపరి షష్ఠి. భరణి నక్షత్రం రాత్రి (తెల్లవారు జామున) గం. 4-09 నిల వరకు తర్వాత పూర్వాభాద్రపర్వ్యం ఉదయం గం 11-48 నిల నుండి మధ్యాహ్నం గ. 1-17 నిల వరకు.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, వ్యాపార సంబంధ విషయములకూ క్రీడారంగ సంబంధవిషయములకూ మాత్రమే శుభము. పైత్యులేషన్ గృహనవతియందు మార్పులు శుభఫలితముల నీయజాలవు.

ఆంధ్రభూమి

మంగళవారం24 డిసెంబర్1968

సాహసోపేతమైన యాత్ర

మానవుని చంద్రమండలయాత్ర సన్నాహక చర్యలలో అత్యంతప్రధానమైన అపోలో -8 రోదసీనౌక ప్రయాణం విజయవంతంగా పూర్తిపోతున్నది వాహక రాకెట్ తో సహా మొత్తం 62 లక్షల పౌనుల బరువుకల ఈ నౌకలో ముగ్గురు అమెరికన్ వ్యోమగాములు ఫ్రాంక్ బార్మన్, జేమ్స్ లొవెల్, విల్లియమ్ అండర్స్ మూడురోజులు ప్రయాణం తర్వాత చంద్రమండలంచుట్టూ పదిసార్లుపరిభ్రమించి, మరో మూడురోజుల ప్రయాణంచేసి నేలకు తిరిగివస్తారు.

రోదసీనౌకలు, వ్యోమగాముల గురించిన వార్తలు ఈమధ్య ఎక్కువగా వినడానికి అలవాటుపడినవారికి ఈప్రయోగం సామాన్యమైన ప్రయోగాలవంటిదేనన్న భావం కలుగవచ్చు. కాని ఇది అంత సులభంగా కొట్టిపారవేయదగిన ప్రయోగం కాదు. ఇటువంటి ప్రయాణాలలోకల ఇక్కట్లు తెలిసిన రష్యన్లు దీనిని సాహసోపేతమైనదని, ప్రమాదభరితమైనదని వర్ణించారంటే అది ఈర్ష్యాజనితమైన వ్యాఖ్య కాదు.

నిజంగా ఇది చాలా సాహసోపేతమైన ప్రయోగమే. అందుకే అన్ని విషయాలను జాగ్రత్తగా పరిచూచుకొని, నౌకలో వాహకరాకెట్ లో ప్రతిభాగాన్ని పదేపదే తనిఖీచేసి చూచి, తర్వాత దాని పురోగమనాన్ని నిరంతరం కనిపెడుతూ ఉన్నారు. వ్యోమనౌకలో అన్ని పరికరాలు అనుకున్న ప్రకారం పనిచేయడం, వాహకరాకెట్ మూడవఅంచెను విడదీయడంలో ఏర్పడిన స్వల్పమైనఇబ్బందికారణంగా నౌక మార్గంలో వచ్చిన మార్పును వ్యోమగాములు తమకు అందుబాటులో ఉన్న సాధనాలను ఉపయోగించి సరిదిద్దగలగడం ఇవన్నీకూడా ప్రయోగసాఫల్యానికి తోడ్పడతాయి.

ఈ ప్రయోగం వల్ల చంద్రమండల యాత్ర విషయంలో రష్యన్లు అమెరికన్లకంటె వెనుకబడ్డారని వ్యాఖ్యలుచేయడం అప్రస్తుతం. ఒక రష్యన్ మాతృమూర్తి వ్యాఖ్యానించినట్టు "భూమ్యాకర్షణ పరిధిదాటివెళ్లిన వ్యోమగాములు సురక్షితంగా తిరిగిరావాలన్న ఆలోచన" ఒక్కటే ఈనాడు ప్రతివ్యక్తి మనసులోను మెదలవలసినది. దేశాలు, జాతుల ప్రాతిపదికపై ఈర్ష్యాభావం ప్రకటించడానికి ఇది తరుణంకాదు.

అమెరికన్ రోదసీయాత్రా వ్యవహారాలసంస్థ నేడు ఈ ఘనకార్యాన్ని సాధించగలగడానికి ఇదివరలో ఆయాదశలలోను శాస్త్రజ్ఞులుజపిదిన కృషి, సంపాదించిన అనుభవం వారికి అందుబాటులో ఉన్నందువల్లనే. మానవుడు కృత్రిమ ఉపగ్రహాన్ని నిర్మించి కక్ష్యలో ప్రవేశపెట్టిననాటి నుండి ఖగోళ శాస్త్రజ్ఞులు విశ్వాంతరాళాన్ని శోధించి ఎన్నో విషయాలను కనిపెట్టారు. అదివరకు మనమెన్నడూ చూడని చంద్రుని అవలిపట్టు ఫొటోలు లభించాయి. చంద్రమండలంపై శాస్త్ర పరికరాలుకల రోదసీనౌకలనుదింపడం ద్వారా చంద్రోపరితలాన్ని గురించిన సమాచారం అందినది. చంద్రునిపై రోదసీనౌకలు దిగవచ్చునన్న విషయం తెలిసినది. ఈ ప్రయోగంవల్ల మనిషి స్వయంగా చంద్రోపరితలాన్ని దగ్గరగా పరిశీలించడానికి అవకాశం లభిస్తున్నదిగనుక భవిష్యత్తులో జరగబోయే యాత్రలకు ఉపయోగపడే ఎన్నో విషయాలు తెలియవచ్చు.

ఈసమాచారం సేకరించేది, ఈప్రయోగాలను జరిపి విజయాలను సాధించినది ఏ జాతికి చెందినవారైనప్పటికి వారి కృషి ఫలితాలు విశ్వమానవకళ్యాణానికి దోహదం చేయగలవనడంలో సందేహంలేదు.

యాత్రలద్వారా ప్రపంచ ప్రజల మధ్య సుహృద్భావం పెంపుదల

(ఆంధ్రప్రదేశ్ లో నేటినుండి జరుగుతున్న యాత్రా వారోత్సవాల సందర్భంగా ఈ ప్రత్యేక వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము)

ఆంధ్రప్రదేశ్ టూరిజం మూడు పుట్టలోనికి ప్రవేశించింది. దీని ప్రాముఖ్యాన్ని గుర్తించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో దీనిని అభివృద్ధి పరచవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి చెప్పేనిమిత్తం ఖజ్యరాజ్య సమితి 1967వ సంవత్సరాన్ని అంతర్జాతీయ యాత్రా సంవత్సరంగా పేర్కొనడం జరిగింది. సమితిలో సభ్యత్వంగల దేశాలు దీనిని పురస్కరించి భారీఎత్తున కార్యక్రమాలు నిర్వహించాయి. దీనివల్ల "టూరిజం" కేవలంఒక "పరిశ్రమ" మాత్రమే కాదనీ, అది అంతర్జాతీయ ప్రాముఖ్యం గల అంశమనే విషయం గుర్తించబడినట్లు స్పష్టమైంది. ప్రపంచ ప్రజల మధ్య అవగాహనను, సుహృద్భావ సంబంధాలను అది పెంపొందిస్తుంది

విశిష్ట స్థానం

భారతదేశంలో "టూరిజం"కుప్రత్యేక ప్రాముఖ్యం ఉంది. అది దేశానికి ఎంతో అపరిమితమైన విదేశమారకాన్ని ఆర్జించిపెడుతున్న పరిశ్రమ మాత్రమేకాదు. అంతకంటే ప్రాధాన్యం కలిగినది. వైవిధ్యతో కూడిన సుందర దేశం భారతదేశం. భారత దేశపు ప్రాచీన చరిత్ర, సంస్కృతి యీ దేశానికి చారిత్రకంగానూ, సామాజిక పరంగానూ యాత్రికులను విశేషాల దృష్ట్యానూ విశేష ప్రాముఖ్యాన్ని సంతరించి జేశాయి. మన దేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రజల ఆచార వ్యవహారాలు అన్నీ వాటి వేరు వేరుగా ఉన్నాయి.

ఒకే జాతీయతా సూత్రానికి కట్టుబడి వున్న మనలోని యీ భిన్నత్వాన్నియీ నాడు అవరం అవగాహన చేసుకొనవలసి ఉంది. ప్రజలు విభిన్నప్రదేశాలలో పర్యటించడంవల్ల వివిధ ప్రాంతాలు, విభిన్న అలవాటు వ్యవహారాలకు చెందిన ప్రజలతో నిన్నిపిత సంబంధాలు ఏర్పడతాయి. ఇది జాతీయ సమైక్యతకు దోహదం చేస్తుంది

భారతదేశంలో దర్శనీయ స్థలాలు అనేకంగా ఉన్నప్పటికీ యాత్రలను ప్రోత్సహించే విషయంలో జరిగిన కృషి సంతృప్తికరంగాలేదు. ఈ విషయాన్ని అంగీకరించడం అవసరం ఈ సమస్యనంతటినీ వాస్తవికదృక్కోణం నుంచి వీక్షించడానికి ఇందువల్ల అవకాశం కలుగుతుంది. 1967వ సంవత్సరంలో ప్రపంచం మొత్తం మీద దాదాపు 15 కోట్లమంది ప్రజలు యాత్రలు చేశారు. అందువల్ల రూ. 11250 కోట్ల మేరకు విదేశమారకం ఆర్జన జరిగింది. కాగా భారతదేశం దీనిలో రూ. 20 కోట్లను మాత్రమే పొందగలిగింది సుమారు రెండు లక్షలమంది యాత్రికులు యీ సంవత్సరంలో భారతదేశానికివచ్చారు. కనీసం పాల్గవ ప్రణాళికా కాలంలో నైనా యాత్రలను ప్రోత్సహించడానికి కార్యక్రమాన్ని రూపొందించి, దానిని అమలు పరచవలసిన అవసరం ఉందని కేంద్ర మంత్రి ఇటీవల పేర్కొన్నారు. 1974 వ సంవత్సరం నాటికి ఆరు లక్షల మంది యాత్రికుల ద్వారా ఏటా సుమారు రూ. 100 కోట్లవరకు ఆర్జించడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలియ జేశారు.

ప్రస్తుత భారతదేశంలోని మొదటి తరగతి హోటళ్ళలో 8,000 నుండి బస

[ప్రత్యేక విలేకరి]

కేయడానికి మాత్రమేవసతులున్నాయి. బ్యాంగ్కాక్ నగరంలోని హోటళ్ళలో 12,000 మందికి వసతులుకలవు. గమనార్హం. 1968 అక్టోబరులో యాత్రా విషయాల అభివృద్ధి మండలి వార్షిక సమావేశాలలో సంస్థూ ఆయా "కొత్త హోటళ్ళ నిర్మాణానికి తీవ్రంగా ప్రయత్నాలు జరిగాలి. ఆర్థిక సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది." అన్నారు.

ఝూ కమిటీ నివేదిక

విదేశ యాత్రికులు, భారతదేశంలో పర్యటించుకోవడానికి, సుఖప్రదమైన వసతి సౌకర్యాలు ఇచ్చుట తగినంతగా లేకపోవడం ఒక కారణమని ఝూ కమిటీ నివేదికలో పేర్కొనడం జరిగింది. ఈ అంశాన్ని యిచ్చట ప్రస్తావించడం అప్రస్తుతం కాదనుకుంటాను.

విదేశ యాత్రికులు మన గౌరవ అతిథులు. కాబట్టి వారిపట్ల మనం స్నేహ సౌహార్దాలను ప్రదర్శించాలి. మన దేశపటం, ప్రజలపట వారుఏర్పర్చుకునే అభిప్రాయం మన దేశచరిత్రకు, సంస్కృతికి అనుగుణమైనదిగా ఉండాలి. అనే భారతప్రభుత్వం జరిపిన పరిశీలనను బట్టి కనీసం 80 శాతం మంది యాత్రికులు అనేక కారణాలవల్ల అసంతృప్తితో వెళ్తున్నట్లు వెల్లడైనది. కాబట్టి విదేశ యాత్రికులు, మన దేశాన్ని గురించి. మన ప్రజలను గురించి మంచి అభిప్రాయాలు ఏర్పర్చుకొనుటట్లుగా వ్యవహరించడం మన ప్రాథమిక బాధ్యతలలో ఒకటి.

ష్ట్రంలోదర్శనీయస్థలాలు

ఆంధ్రప్రదేశ్ లో యాత్రికులను ఆకర్షించే ప్రదేశాలు అనేకం ఉన్నాయి. రాజధాని నగరమైన హైదరాబాదు నిత్య సంస్కృతులకు కేంద్రం హైదరాబాదు ప్రాంతంలోని ప్రాచీన మైనారిత్రిక మైన కట్టడాలలోచార్మినార్, మక్కా మసీదు, పలక్ నుమా పాలెస్ మొదలైనవి అనే నగరంలో ఇప్పటికిగాదర్శించుచున్నారు. సాలార్ జంగ్ మ్యూజియం ప్రధానమైనది. ఇందులోనిఅపూర్వమైన కళాఖండాలన్నీ మూడవ సాలార్ జంగ్ సేకరించినవి ఆయన నిజాంవద్ద ప్రధానిగా ఉండేవారు.

రాష్ట్రంలోని అన్నిప్రాంతాలలోను పవిత్ర దేవాలయాలు, తటాకాలు ఉన్నాయి ఇవి సంవత్సరం పొడవునా అనేకమంది యాత్రికులను ఆకర్షిస్తాయి తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయం దేశమంతటా ప్రసిద్ధి పొందింది వేంగి, విజయవాడ మంటపాల ఉగ్గయ్యపేట అమరావతి, నాగార్జున కొండ లవద్ద ప్రాచీన బౌద్ధ సూపాలు. కట్టడాల అవశేషాలున్నాయి. రాజధాని నగరంలోని మక్కామసీదులు, మౌలాలీ పహాడ్ పరీక్ష మహమ్మదీయులకు మత విషయికంగా ముఖ్యమైన స్థలాలు. మెదక్ లో బసిలికా భారతదేశమంతటా లోకి పెద్దదైన చర్చి ఉంది యాత్రికులను ఆకర్షించే సుందర పరిసరాలు అరణ్యాలు ఇచ్చుట ఉన్నాయి.

యాత్రా వారోత్సవం

ఆంధ్రప్రదేశ్ లో నేటినుండి యాత్రా వారోత్సవం జరుగుతున్నది. యాత్రల ప్రాముఖ్యాన్ని గురించి. జాతీ జీవితంలో వీటికగల స్థానాన్ని గురించీ ప్రజలు తెలుసుకోగలగడానికి ఇది నిర్వహించబడుతున్నది. ఈ సందర్భంలో. ప్రముఖ ట్రావెల్ ఏజెంట్లు సమగంలోని దర్శనీయ స్థలాల సందర్శనకు బస్సులు నడుపుతారు. హోటు విహారం, ఫ్యాషన్ పరేడ్లు. విచిత్ర వేషధారణ. వస్త్రీత్వ పోటీలు. సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. నాగార్జున సాగర్, అజంతా, ఎల్లోరా వెంగుళూరులకు ఫర్యటనలను ఏర్పాటు చేస్తారు. విదేశ యాత్రికులకు. వివిధ రాష్ట్రాలనుంచి వచ్చే యాత్రికులకు దక్షిణ దేశం సంస్కృతి సంప్రదాయాలను గురించి ముఖ్యంగా ఆంధ్ర దేశ గురించి పన్ని హితంగా తెలుసుకోవడానికి యీ వారోత్సవం తోడ్పడగలదని హోటలు యజమానులు, టూరిస్ట్ ఏజెంట్లు, ప్రభుత్వ శాఖలు ప్రజలు మనసువిప్పి స్నేహపూర్వకమైన వాతావరణంలో ఈ వారోత్సవం జయవంతం కాగలదనీ ఆశిస్తున్నాము

వియత్నాంగ్‌ను ఒకవర్గంగా గుర్తించడానికి సైగాన్ ప్రభుత్వ సంసిద్ధత

వాషింగ్టన్, డిసెంబర్ 23 (రాయిటర్)

రాజకీయంగా వియత్నాంగ్ జాతీయ విమోచన సంఘటన (ఎన్.ఎల్.ఎఫ్) ను సైగాన్ ప్రభుత్వం గుర్తించక పోయినప్పటికి వియత్నాంగ్ జాతీయ విమోచన సంఘటన అనేది ఉన్నదనే విషయాన్ని మాత్రం గుర్తించక తప్పదని దక్షిణ వియత్నామ్ వైస్ ప్రెసిడెంట్ కాబోకే అంగీకరించారు

పారిస్ లో జరిగే ముఖా ముఖ చర్చలలో మాత్రం సైగాన్ ప్రతినిధులు ఎఫ్.ఎల్.ఎన్. ప్రతినిధులతో మాట్లాడబోరని ఆయన రేడియో ఇంటర్వ్యూలో స్పష్టం చేసారు ఈ రేడియో ఇంటర్వ్యూను ముందుగా పారిస్ లో రికార్డు చేసారు. ఎఫ్.ఎల్.ఎన్.తో ముఖాముఖి చర్చలు జరపాలంటే అట్టి చర్చలు సైగాన్ లోనే జరగాలని ఆయన అన్నారు

ఉత్తర వియత్నామ్ సైన్యాలను 17వ అక్షాంశం వరకు ఉపసంహరించుకోవడంపై ముందుగా పారిస్ లో చర్చలు జరగాలని ఆ తరువాత అమెరికా దక్షిణవియత్నామ్ సైన్యాల ఉపసంహరణ గూర్చి యోచించవచ్చునని కాబోకే అన్నారు

ఆ తరువాత దక్షిణ వియత్నామ్ ప్రభుత్వం వియత్నాంగ్ ప్రతినిధులతో రాజకీయ స్థాయిలో చర్చించగలదా అని ప్రశ్నించగా సైన్యాల ఉపసంహరణ గురించి యా వాతావరణ లోపాగంభమైనప్పుడు దక్షిణ వియత్నామ్ అంతర్గత సమస్య పరిష్కారాన్ని గూర్చి యోచించగలమని ఆయన సమాధానం చెప్పారు.

విమోచన సంఘటనను ఒక రాజకీయ శక్తిగా సైగాన్ ప్రభుత్వం ఎప్పటికి గుర్తించలేదని అయితే దానిని ఒక వర్గంగా మాత్రం గుర్తించగలదని మరో ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

వియత్నాంగ్ ప్రతినిధులతో పారిస్ లో ముఖాముఖి చర్చలు జరుపగలరా అని అడుగగా ఒక విదేశంలో ఇట్టి చర్చలకు ఎంతో సమ్ము వ్యయమౌతుందని అనుటవల్ల సైగాన్ వియత్నామ్ ప్రతినిధులు దక్షిణ వియత్నామ్‌లో కూర్చొని అంతరంగిక సమస్యలు పరిష్కరించుకోవచ్చునని ఆయన అన్నారు.

దక్షిణ వియత్నామ్ ప్రభుత్వం వియత్నాంగ్ పట్ల ఇంతవరకు అవలంభించిన వైఖరిని ఇప్పుడు సైగాన్ ప్రెసిడెంట్ కాబోకే స్పష్టతలకు మధ్య కొంత మార్పు కావచ్చున్నదని పరిశీలకులు అంటున్నారు.

ఆస్పత్రులకు ఉపయోగపడే ప్రాణవాయువు డేరా

లండన్ డిసెంబర్ 23

చిన్నచిన్న ఆస్పత్రులు కూడా కొనడానికి అందుబాటులో ఉండే ప్రాణవాయువు డేరా శస్త్రచికిత్సా సహాయలకు ఉపయోగపడే విధంగా ఎప్పటికి పరికరాలను ఆ వాటిని వచ్చేవారం లండన్ లో జరిగిన ఇన్ పేషెంట్స్ అండ్ న్యూ ప్రొడక్ట్స్ ప్రదర్శనలో చూపి చుతారు. 50వ వార్షికోత్సవం సందర్భంలో "ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హేల్త్ ఎట్" యీ ప్రదర్శన ను ఏర్పాటు చేస్తున్నది. ఈ సంస్థ ఏర్పాటుచేసే ప్రదర్శనలలో ఇదే మొదటిది. జనవరి 6 నుంచి 11 వరకూ జరిగే యీ ప్రదర్శనకు సాధారణ శాఖ నేషనల్ రిసెర్చ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ బ్రిటిష్ పేటెంట్ అధికులవంటి సంస్థల మద్దతు ఉన్నది

సెంపులలో వివిధ యాత్రకు వెళ్లవారికి జరిగినవి. వాటిని గురించి కూడా ఉపయోగపడే కేరవాన్‌ను కూడా యీ ప్రదర్శనలో చూపించుతారు. విదేశీ వ్యాపారస్థులు కూడా యీ ప్రదర్శనలో తమ సరుకులను చూపించనున్నారు.

అమెరికా సోషలిస్టు నాయకుడు నార్మన్ తామస్ మృతి

న్యూయార్క్ డిసెంబర్ 23

ప్రముఖ అమెరికన్ సోషలిస్టు నాయకుడు నార్మన్ తామస్ డిసెంబర్ 19 నాడు మరణించారు. అప్పటికాయన వయస్సు 84 సంవత్సరాలు.

అమెరికాలో సంస్కరణల కోసం నిర్విరామంగా తీవ్రంగా పోరాడిన వాడని ప్రతిభ చెందిన నార్మన్ తామస్ అనేక సంఘ సంస్కరణలకు కారకుడు

ఆయన 1928 మొదలుకొని 1948వరకు అమెరికా ప్రెసిడెంటు పదవికోసం ఆరు సార్లు సోషలిస్టు పార్టీ తరపున పోటీ చేశారు ఆ సందర్భాలు కూడా చిత్తుగా ఓడిపోయారు. అయినప్పటికీ విశేషంగా ప్రజాభిమానం పొందాడు.

తన కాలంలో అనేక సంఘ సంస్కరణలు జరగడానికి ఆయన పెద్ద ప్రాణవహించారు ఆయన చేసిన ప్రచారాల వల్లనే సాంఘిక భద్రత, నిరుద్యోగ భీమా, గృహవసతి సౌకర్యాలకు ప్రభుత్వం పూనుకోగడం, పౌర హక్కుల ఉద్యమం మొదలైన వాటి కన్నింటికీ పునాది ఏర్పడింది. ప్రపంచ సిరాయుధీకరణ జరగాలని మొదట ఉద్యమం ప్రారంభించింది ఆయనే. ఆ తరువాతనే డెమోక్రాటిక్, రిపబ్లికన్ పార్టీలు తమతమ పార్టీ ప్రణాళికలో దానిని చేర్చుకొన్నాయి.

మూడేళ్ల పిల్లవానికి చదువు నేర్పుట

ఫ్రాంక్‌ఫర్ట్ డిసెంబర్ 23

"ప్రోగ్రామ్డ్ లెర్నింగ్" అను సిద్ధాంత విధానాన్ని అనుసరించి మూడేళ్ల ప్రాయముగల పిల్లలుకూడా చదువుట నేర్చవచ్చునని తెలుస్తున్నది పశ్చిమ జర్మనీ పద్ధతిద్వారా ఇది సాధ్యమవుతున్నది. సర్వసాధారణమయిన ఈ విధానము సరళమయినదిగనుక లభిస్తున్నది. 52 పాఠాలు కలిసి 5000 మెట్లలో పిల్లవాడు 20 నిముషములలో ముగిసిపోగలదు. దీనిలో లోపమేమి వస్తుతీలేదు. బడుకెళ్ళకముందే చదువు నేర్చడంవల్ల పిల్లవానితర్వాత దశలలో మేలు జరుగుతుంది.

చంద్రప్రదక్షిణ యాత్ర చేసే వ్యోమగాములకు భద్రత ఏర్పాటు

కేప్ కెన్నెడి, డిసెంబర్ 23

అంతరిక్షంలో భూగోళం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ వయనించటం కంటే చంద్రగోళంచుట్టూ ప్రదక్షిణలుచేసే అంతరిక్ష యాత్ర మరింత క్లిష్టమైనది. అయితే ఈ యాత్ర సమయంలో పరిస్థితి అవాంతర పరిస్థితి ఏర్పడితే వ్యోమగాములు సురక్షితంగా తిరిగి రావటానికి పలుకంటల ఏర్పాట్లు ఉన్నాయి.

ఈ వ్యోమ నౌకను అంతరిక్షంలో దానిదైనదానిని వదలిపెట్టేటట్టయితే, అది చంద్రుని చుట్టూ తిరిగి క్షేమంగా భువికి తిరిగిరాగలదు ఒక్క చంద్రగోళం చుట్టూ తిరిగేసమయంలో తప్ప ఈ నౌకఆతరిక్షంలో చిక్కుపడిపోయే ప్రమాదంలేదు. అప్పుడు మాత్రం వ్యోమగాములు ఆ కక్ష్యనుంచి బయటపడటానికి నౌక ప్రధాన ఇంజనుమీద ఆధారపడతారు

వ్యోమనౌకలోని ముఖ్య క్రియాసారథులన్నిటికీ ప్రత్యామ్నాయపు ఏర్పాటు ఉన్నది. ఒకరకం పరికరం పనిచేయకపోతే, దానిస్థానే మరొకరకం పరికరం పనిచేస్తుంది. 1967 జనవరిలో ముగ్గురు వ్యోమగాములు భూమిమీద తర్ఫీదు పొందుతుండగా వ్యోమనౌకలో నిప్పుఅంటుకొని వారు మరణించినమీదట అపోలో నౌకను పునర్నిర్మించటం జరిగింది. అగ్ని మాపక ఏర్పాట్లు నిష్పుఅంటని ఏర్పాట్లుచేశారు.

చంద్రగోళ ప్రదక్షిణయాత్రలో గల ఒకేఒక పెద్ద ప్రమాదం వ్యవధి. ప్రమాదపరిస్థితిలో తిరిగిరావటానికి పట్టే వ్యవధి. చంద్రగోళ కక్ష్యలోఉన్నప్పుడు అపోలో 8 వ్యోమగాములు భూ మికి 2,00,000 మైళ్ల దూరంలో ఉంటారు.

ఇంతవరకు జరిగిన భూగోళ ప్రదక్షిణ యాత్రల్లో టలోనూ, అత్యవసర పరిస్థితి ఆటోమేటిక్ అరగంట మూడు గంటల మధ్య వ్యవధిలో భూమికి తిరిగి రావటానికి పట్టేది. అయితే, ఎక్కడ నౌకదిగటం అనేది ఎవరికీతెలియదు. కాగా, అపోలో-8 వ్యోమగాములు చంద్రగోళ కక్ష్యనుంచి తిరిగి రావటానికి రెండురోజులకు పైగా వ్యవధి పడుతుంది

చంద్రగోళ దిశగా వీరి యాత్రలో హెచ్చు ప్రాంతాలలో వ్యోమగాములు అవసరమనుకుంటే తమ నౌకను వెనుకకు మరలించుకొని భూమికి తిరిగి రావచ్చు. అప్పుడు ఎంత దూరాన ఉన్నారనే దానిని బట్టి వారు తిరిగి రావటానికి పట్టే వ్యవధి ఉంటుంది.

కాటరన్-5 రాకెట్ మూడవ అంచె పని చేయక అపోలో-8 వ్యోమ నౌక భూమిచుట్టూ తిరిగే కక్ష్యనుంచి చంద్రునివైపుగా బయలుదేరకపోతే ఏమి జరుగుతుంది?

అట్లా జరిగితే, ఈ ముగ్గురు వ్యోమగాములు ఆ అంతరిక్ష నౌకలో దాదాపు 10 రోజులు భూగోళం చుట్టూ తిరుగుతూ కొన్ని వ్యోమశాస్త్ర ప్రయోగాలు చేస్తారు.

అనుకున్న ప్రకారం అన్నీ పనిచేయక అపోలో-8 అంతరిక్ష నౌక యాత్రకు విఘ్నం ఏర్పడినట్టయితే అందుకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసిపెడుతున్నారు.

ఈయాత్ర అకూకూడా కొన్ని అంచెలలోజరుగుతుంది ఈ అంచెలను "మైదానాలు" లేక "కమిట్ పాయింట్స్" అని అంటారు ఒక్కొక్క అంచెవద్ద నౌకను, వ్యోమగాములను క్షుణ్ణంగా పరిశీలించి అన్నీ సవ్యంగా ఉన్నాయనుకొంటేనే తరువాత అంచెకు ప్రయాణం సాగిస్తారు. కక్ష్య నౌక భూమిచుట్టూ తిరుగుతుండగానే, దానిని చంద్రుని దిశగా పంపటమో లేదో నిర్ణయిస్తారు.

కాటరన్-5 రాకెట్ మూడవ అంచె సరిగా పని చేయక పోయినట్టయితే అప్పుడు నౌక భూప్రదక్షిణ కక్ష్యను విడి చంద్రునివైపుకు వెళ్ళాలదు అట్లా జరిగితే, అప్పుడు నౌకను భూమికి 4000 మైళ్ల ఎడంగా ప్రదక్షిణలుచేసే మరొక కక్ష్యలోకి మారుస్తారు. ఇట్లా మూడు నాలుగు ప్రదక్షిణాలు అయిన తరువాత నౌకను 100-200 మైళ్ళలోకి రప్పించి అక్కడ పరిశోధనలు ప్రదక్షిణలు చేయిస్తారు.

మరొక ఏర్పాటు ప్రకారం అయితే, నౌకను భూమికి 60,000 మైళ్లవరకు నడిపించి ఆ తరువాత భూమికి తిరిగి రప్పిస్తారు. అన్నీ సరిగా ఉంటే నౌకను చంద్రునిచుట్టూ త్రిప్పించి తిరిగి భూమికి రప్పిస్తారు.

బ్రిటన్‌లో భారతీయ అధికారుల పర్యటన

లండన్ డిసెంబర్ 23 బ్రిటన్‌లో 15వారాలుపర్యటించి ప్రయోజనకర మయినదానాలా సంగతులు తెలుసుకున్నామని శ్రీనగర్ కార్మికశాఖ డెప్యూటీ కమీషనర్ శ్రీ ఎ. ఎ. బట్టి ఢిల్లీ. అసిస్టెంట్ లేబర్ కమీషనర్ శ్రీ ఎమ్. ఎల్ ధవాన్ చెప్పారు. ఇతర దేశాల నుంచి వచ్చిన మరికొంతమంది కార్మికశాఖ అధికారులూ బ్రిటన్‌లో కార్మిక వ్యవహారాల తీరును పరిశీలించారు. ఈ శిక్షణను బ్రిటన్ ఉద్యోగపై కార్యాలయం ఉత్పత్తిశాఖ యేర్పాటు చేసింది. కార్మిక సంఘాల పదతులూ, తగాదాలను పరిష్కారంచేసే యేర్పాట్లు వంటి వాటిని ఈ శిక్షణలో విదేశ అధికారులు పరిచయం చేసుకున్నారు.

శిక్షణ పెట్టె బర్ లీన ప్రారంభమయినది ఉపన్యాసాలూ, చర్చలూ పూర్తయిన తరువాత శ్రీ బట్టి, ధవాన్ లండన్ లెబరులోని పారిశ్రామిక కేంద్రాల అధికారులతోనూ, వాణిజ్య సంస్థల అధికారులతోనూ సంతనాలు జరిపారు.

బ్రిటన్‌లో అమలు జరుగుతున్న ధోరణులూ-ఆదాయాల విధానాన్ని తానుబాగాపరిశీలించి, కొత్త సంగతులనేకం తెలుసుకున్నానని శ్రీ ధవాన్ చెప్పారు. బ్రిటన్‌లో ఉమ్మడి సంప్రతింపుల పద్ధతి త్వరగా కలిగి లభిస్తున్నదన్నారు.

జిబ్రాల్టర్ సమస్య : సమితి తీర్మానానికి బ్రిటన్ తిరస్కృతి

న్యూయార్క్ డిసెంబర్ 23

ప్రజల అభీష్టానికి విరుద్ధంగా జిబ్రాల్టర్‌ను స్పెయిన్‌కు స్వాధీనం చేయడం వలనకు స్వాతంత్ర్యం లభించజేసే విధానానికి సరుపడనంగా పని కాబట్టి కొత్తగా వలసను ఏర్పాటు చేయడమవుతుందని వలస విధానానికి వ్యతిరేకపడం కాజాలదని ఆమోదించడానికి వీలులేని కొత్త రూపంలో వలస విధానాన్ని వెతిరుద్దడమవుతుందని ఐక్యరాజ్యసమితి శాఖకు వాలుగవ సంఘంలో బ్రిటిష్ ప్రతినిధి ఇ. లార్డ్ అన్నారు జిబ్రాల్టర్ సమస్యకు సంబంధించిన తీర్మానంపై వోటింగ్ జరక్కముందు శ్రీ లార్డ్ ఈ విధంగా చెప్పారు.

ఈ తీర్మానాన్ని ఈక్వెడార్ ప్రతిపాదించగా ఇతర రాజ్యాలు బలపరచినవి. వచ్చే సంవత్సరం అక్టోబరు మొదటి తేదీనాటికి జిబ్రాల్టర్‌ను స్పెయిన్‌కు స్వాధీనం చేయవలసినదిగా యీ తీర్మానం కోరుతున్నది. తీర్మానాని అనుకూలంగా 66, వ్యతిరేకంగా 18వోట్లువచ్చినవి. 81 రాజ్యాలువోటింగ్‌లోపాల్గొనలేదు

జనవాక్యం

హెచ్.ఎస్.సి. పరీక్ష తేదీలు

ఆర్యా,

విద్యాశాఖాధికారులు హెచ్ఎస్సి పరీక్షలు వచ్చేమార్చి నెల 11 వ తేదీన ప్రారంభం కాగలవని ప్రకటించారు. పరీక్షల తేదీలు బాలురుగైడు నెలలుముందే నిర్ణయించిన విధంగా పాఠ్యపుస్తకాలను కూడా ప్రభుత్వం ముందుగా ప్రకటించి ఉంటే బాగుండేది.

ఈ సంవత్సరం స్కూళ్ళు తెరిచిన తరువాత రెండు మూడు నెలల దాకా పాఠ్యపుస్తకాలు మార్కెట్ లోకి రాలేదు- లభించలేదు. ఆ కారణంగా పాఠశాలలో ఇంతవరకు పూర్తి కావలసిన పాఠాలు పూర్తి కాలేదు. మార్చిలోగా సిలబస్ పూర్తియ్యే అవకాశం కూడా అనుపించడంలేదు. కాబట్టి విద్యాశాఖాధికారులు పరీక్షలను ఒక నెల రోజులు వాయిదావేసి విద్యార్థులకు మేలుచేకూర్చాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

వి. రామచందర్

హైదరాబాద్

* * *

అలియాబాద్‌లో దొంగల బెడద

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరమైన హైదరాబాద్ నగరమునకు సమీపమున గల జేరూన్ అలియాబాద్ జిల్లాలో పట్టపగలు ఇండ్లలో దొంగతనాలు జరుగుచున్నవి. కిందటి రేడియో ట్రాన్సిస్టర్లు రెండు ఎండలో ఆరవేసిన బట్టల దొంగతనము జరుగుచున్నవి. ఈ విషయము ప్రభుత్వము వారిదృష్టికి ఎన్నిసార్లు తెచ్చినా వారు తగిన చర్యలు తీసుకోవడములేదు. రాత్రులందు రౌడీల బెడదకూడా హెచ్చుగా ది. రాత్రుల దు బయటికిపోవడానికికూడా భయపడవలసి వస్తోంది. తగుదర్యాప్తు చేసి దొంగలను పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను

తీగెల మోహన్ రెడ్డి (విద్యార్థి)

జేరూన్ అలియాబాద్

* * *

"ప్రమాదకరమైన కృత్రిమ మద్యం"

ఆర్యా

మహాత్మాగాంధీజీ శత జయంత్యుత్సవ కార్యక్రమాల సందర్భంగా ఆ మహనీయుని ఆదర్శాలలో ఒకటైన "మద్యపాన నిషేధానికి" కొందరు పాటు పడుతున్నారు. "మద్యపాననిషేధపరిషత్తు" లాంటి ఆదర్శ సంస్థలు ఎన్నో మద్యపాన నిషేధాన్ని గురించి తరచుగా ప్రచారం చేస్తుంటాయి. పాదాజీ కాంగ్రెసు మహాసభలలో గౌరవనీయులు నాయకులు పదిస్సూ పురుద్ధ భావ ప్రకటనలతో అంచనమించుకాలం గడిపేశారు కొందరు పేదవారు పంచదారలో దేశమంతటా మద్యపాన నిషేధం అమలు జరగాలనే ఆశతో మరికొందరు ఏడువేల సంవత్సరాలయినా మనదేశంలో సాధ్యపడదని కుండ తిరగా చెప్పారు మన వ్యవహారాలుచాలా గా "ఆంధ్రభూమి" సంపాదకీయంలో వ్యాఖ్యానించినట్టు పుణ్యకాలం కాస్తా మన స్వేచ్ఛా భావ పరంపరల ప్రకటనలు అట్టహాసాలతో గడచి పోతే దానికి అభిశంసోక్తి కాదేమో.

మద్యపాన నిషేధం విషయంలో కేంద

అమృతాంజనము

ఒళ్ళు నొప్పులను చప్పున తగ్గించే చల్లని మందు



☐ అమృతాంజనము ఏవిధంగానూ హాని చేయదు నొప్పి వున్నచోట కొద్దిగా తాప్తేయాలు
☐ అమృతాంజనము నొప్పిని త్వరగా తగ్గిస్తుంది ఇందులో అత్యంత శక్తివంతమైన పది ఔషధాలున్నాయి
☐ అమృతాంజనము తిరుగుంటే చల్లగా వుంటుంది ఇందులో కర్పూరం, మెంథాల్ మొదలైనవి చేరివున్నాయి
☐ అమృతాంజనము బద్ధ ఆరోగ్యపరుస్తుంది ఒక్క సీసా ఎంతో కాలం వాడవచ్చు

అమృతాంజన్ లిమిటెడ్
బొంబాయి కలకత్తా
న్యూఢిల్లీ మద్రాసు

AMR 14 Tel

ఐదు ఎడ్ల బలము, శక్తి, దారుఢ్యము, నమ్మకము, మరియు పొదుపు



హిందుస్థాన్ బ్రౌన్ బొవేరి

వ్యవసాయపు మోటార్‌లో

బలమునకు అర్థము ఏమిటి?

తరచుగా, మీరు ఉపయోగించే పంపుకు కావాలని నిర్ధారించబడిన దాని కంటె బలమైన మోటారే కావాలి. హెచ్‌పిని మోటారు 30% ఓవర్‌లోడ్ సామర్థ్యము కలిగి ఉండేలా నిర్మించబడినది. అందువలన యివ్వబడిన హార్స్‌పవర్‌కు అది ఎక్కువ బలమైన పనిని చేస్తుంది. ఆ విధముగా మీ డబ్బుకి పూర్తిమైన పిష్టి కంటె అధిక విలువ కలుగుతుంది.

హిందుస్థాన్ బ్రౌన్ బొవేరి లిమిటెడ్

బ్రౌన్ బొవేరి హౌస్, 264-265, డా. అనీబిసెంట్ రోడ్, బొంబాయి-25 డి.డి

బ్రాంచి అడ్రస్: హిందుస్థాన్ బ్రౌన్ బొవేరి లిమిటెడ్
6-1-67-17 ఫ్లాక్‌గార్డెన్‌రోడ్, హైదరాబాద్-4
ఫోన్: 32775

ఆంధ్రప్రదేశ్‌కు అధికృత డిస్ట్రిబ్యూటర్:
నేషనల్ ఇంజనీరింగ్ కంపెనీ, మద్రాసు)
ప్రైవేట్ లిమిటెడ్
1-బి, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్

mcm/hbb/1963 tel

విద్యాశాఖ డైరెక్టరుకు నల్లగొండ జిల్లా టీచర్ల మెమొరాండం

నల్లగొండ, డిసెంబర్ 23

రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ బి. ప్రతాపరెడ్డి ఈ నెల 18వ తేదీ సూర్యాపేట వర్కింగ్ హైస్కూలు సందర్శనకు వచ్చిన సందర్భంలో, నల్లగొండ జిల్లా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీ జె. రామచంద్రారెడ్డి, కార్యదర్శి శ్రీ టి. మనోహరరావులతో కూడిన ప్రతినిధివర్గం డైరెక్టరును కలుసుకొని, జిల్లాలోని ఉపాధ్యాయుల సమస్యలపై 15 పేజీల మెమొరాండం సమర్పించారు. ఉపాధ్యాయుల వివిధ సమస్యలకు సంబంధించిన 24 కోర్కెలను ఆ మెమొరాండంలో వివరించారు.

మెమొరాండంలో పేర్కొన్న కోర్కెలను సానుభూతితో పరిశీలించగలనని శ్రీ ప్రతాపరెడ్డి ప్రతినిధి వర్గానికి హామీ ఇచ్చారు.

డైరెక్టరు ఆ తర్వాత సూర్యాపేట ఉపాధ్యాయుల సమావేశంలో ప్రసంగించారు.

ఆదిలాబాద్‌లో నిరుద్యోగ దినం

ఆదిలాబాద్, డిసెంబర్ 28

అఖిలభారత యువజన సమాఖ్య విద్యార్థి సమాఖ్య ఆదేశానుసారము ఆదిలాబాదులో జిల్లా యువజన సమాఖ్య విద్యార్థి సమాఖ్యల అధ్వర్యమున ఈ నెల 18వ తేదీన నిరుద్యోగ నిరసనదినం జరిగినది. ఈ సందర్భంలో పట్టణవీధులలో ఊరేగింపు జరిగినది. యువజన సమాఖ్య కార్యాలయమువద్దకు రాగానే ఈ ఊరేగింపు బహిరంగ సభలోకి మారినది. నిరుద్యోగ సమస్యను నిర్మూలించాలని, ఉద్యోగములు ఇవ్వనిచో ప్రభుత్వముగద్దె దిగాలని, ఉద్యోగములు కావాలి, డిగ్రీలువద్దని, మతోన్మాదము నశించాలని, ఈ ఊరేగింపులో పాల్గొన్నవారు నినాదములు చేసారు. సభలో జిల్లా యువజనసమాఖ్య ఉపాధ్యక్షులగు శ్రీ కె. యస్. మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ శంకర్‌రావు, కార్యదర్శి శ్రీ మహేందర్, జిల్లా విద్యార్థి సమాఖ్య అధ్యక్షులు శ్రీ జె. పూర్ణిచందర్ ప్రభృతులు ప్రసంగించారు.

నాగా విద్రోహులపై దాడిలో చైనీస్ ఆయుధాల స్వాధీనం

రాజ్యసభలో మంత్రి భగత్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

కోహిమానుండి సుమారు పదిలో మీటర్ల దూరంలో మొకెమా అనే చోట అజ్ఞాతోద్యమనాగాల శిబిరంపై భద్రతాదళ బృందం ఈ నెల 2వ తేదీ తెరిపి దాడిలో, కొన్ని ఆయుధాలను మందుగుండు సామగ్రిని స్వాధీనపరచుకున్నారని ఆ విధంగా పట్టబడిన ఆయుధాలలో కొన్నిటిపై చైనాలో తయారైనవిగా తేలినవే గుర్తులు ఉన్నాయని నేడు రాజ్యసభలో విదేశాంగశాఖ సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ ప్రకటించారు.

చైనానుండి తిరిగివచ్చిన నాగావిద్రోహులను వసిగట్టడానికి భద్రతాదళాల బృందం గాలిస్తుండగా పై సంఘటన జరిగినది.

చైనావెళ్ళిన నాగా విద్రోహులగురించి నాగారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ టి. ఎస్. అంగామి చేసినట్టు చెబుతున్న ప్రకటనను పురస్కరించుకొని, శ్రీ యస్. శ్రీరామరెడ్డి, మరికొందరు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానంగా శ్రీ భగత్ ప్రకటనచేస్తూ పై విషయం చెప్పారు.

చైనాలో గెరిల్లా పోరాటశిక్షణ పొందిన నాగాలు సుమారు వేయివంది ప్రస్తుతం చైనాలోనే ఉన్నట్టు లేదా తిరుగు ప్రయాణంలో ఉన్నట్టు శ్రీ అంగామి ప్రకటననుబట్టి తెలుస్తున్నది.

చైనాలో తయారైన ఆయుధాలు ఇటీవల కోహిమా సమీపాన అజ్ఞాతోద్యమ నాగాలవద్ద పట్టుబడ్డాయన్న వార్తలనుకూడా సావధానతీర్మానంలో ప్రస్తావించారు.

చైనాలో తర్ఫీదుపొందిన నాగా విద్రోహుల ముఠా మోవు అంగామి నాయకత్వాన నాగారాష్ట్రంలోకి తిరిగి రావడానికి 1963 ఆగస్టు నెలనుండి సరిహద్దులలో ఉన్నారని, అయితే వారి యత్నం ఇంతవరకు ఫలించలేదని ప్రభుత్వానికి అందిన సమాచార ద్వారా తెలుస్తున్నదని మంత్రి చెప్పారు నాగారాష్ట్రంలోకి సులభంగా ప్రవేశించడానికి వీలుగా మోవు అంగామి తన ముఠాను చిన్నచిన్న బృందాలుగా విభజించాడు. ఈ పరిణామాలన్నిటిని భద్రతాదళంవారు గమనిస్తూ ఉన్నారు. విద్రోహులు సరిహద్దుదాటి మన భూభాగంలోకి రాకుండా నిరోధిస్తున్నారు. నాగా విద్రోహులముఠా ఏదో ఒక విధంగా దొంగచాటుగా నాగారాష్ట్రంలోకి ప్రవేశించి, విద్రోహ కార్యకలాపాలను తిరిగి ప్రారంభించినా, వాళ్ళను సమర్థవంతంగా ఎదుర్కొనడానికి భద్రతాదళం సర్వసన్నద్ధంగా ఉందని మంత్రి వివరించారు.

శాంతిభద్రతలకు భంగం వాటిల్లిన సందర్భాలలోను కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన సందర్భాలలోను దోషులపై కఠినచర్యలు గైకొనాలని కేంద్ర ప్రభుత్వము, నాగారాష్ట్ర ప్రభుత్వము కృతనిశ్చయమై ఉన్నాయని శ్రీ భగత్ హామీ ఇచ్చారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని అడ్డం పెట్టుకొని, నాగావిద్రోహులు విద్రోహ కార్యకలాపాలు కొనసాగించడానికి ప్రభుత్వం అనుమతించబోదని శ్రీ భగత్ చెప్పారు.

యు.పి.లో నిర్బంధంలో ఉన్న ఉపాధ్యాయులకూ ఖైదీలకూ ఘర్షణ

ఇరవై మంది టీచర్లతో సహా 29 మందికి గాయాలు! గవర్నర్ బొమ్మ దహనంపై వివాదం

అలహాబాద్, డిసెంబర్ 28 (యుఎన్ఐ)

నిర్బంధంలో ఉన్న ఉపాధ్యాయులకూ, నేరాలుచేసి శిక్షలనుభవిస్తున్న ఖైదీలకూ మధ్య జైలు అవరణలో నిన్న సాయంత్రం ఘర్షణ జరగగా సుమారు 20 మంది ఉపాధ్యాయులూ, నలుగురు జైలుఅధికారులూ, ఐదుగురు ఖైదీలూ గాయపడ్డారు.

గాయపడిన ఉపాధ్యాయులలో నలుగురినీ, అలహాబాద్ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ మాజీ అధ్యక్షుడు శ్రీ వినోద్ దూబేనీ ఆసుపత్రిలో చేర్చారు. వారిలో శ్రీ దూబేతోసహా ముగ్గురి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నది. అయితే మరీ అంత విషమ పరిస్థితిలేదని డాక్టర్లు చెప్పారు.

నిర్బంధంలో ఉన్న ఉపాధ్యాయులు ముందు సమావేశమైనారనీ, ఆ తరువాత గవర్నర్ గోపాలరెడ్డి బొమ్మను తగులబెట్టడానికి యత్నించారనీ, నేరస్థులైన ఖైదీలు దానికి అడ్డుచప్పుడంతో ఘర్షణ జరిగినదని జిల్లా మేజిస్ట్రేటు శ్రీ జి.సి. చతుర్వేది తెలిపారు.

సమ్మెలో పాల్గొన్న నేరంపై అరెస్టయిన సుమారు 250 మంది ఉపాధ్యాయుల సమావేశమై గవర్నర్ బొమ్మ తగులబెట్టాలని సంకల్పించారు. ఖైదీలు అడ్డుపడి వారి యత్నాలను నిరోధించారు. దానితోమర్షణప్రారంభమైనది.

ఇరుపక్షాలవారూ కర్రలూ, రాళ్ళు యథేచ్ఛగా ఉపయోగించారని అయన వివరించారు

ఆ సంఘటనపై నగర మేజిస్ట్రేటు దర్యాప్తు జరుపుతున్నారు.

నాగార్జునసాగర్ మండల ఉపాధ్యాయ సంఘ సమావేశం

విజయపురి, డిసెంబర్ 23

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాగార్జునసాగర్ మండల సర్వసభ్య సమావేశం ఉత్తర విజయపురిలో మండల సంఘాధ్యక్షుడు శ్రీ కె. రామకోటయ్య అధ్యక్షతన జరిగినది.

శ్రీ రామకోటయ్య తన అధ్యక్షోపన్యాసంలో మండలసంఘం ఇంతవరకు సాగించిన కార్యకలాపాలను వివరిస్తూ ఉపాధ్యాయుల సర్వీసును క్రమబద్ధం చేయాలన్న కోర్కెతోవిజ్ఞాపనపత్రాన్ని ప్రాజెక్టు అధికారులకు సమర్పించారనీ, తమ కోర్కెను సానుభూతితోపరిశీలించటకు అధికారులు వాగ్దానం ఇచ్చారని తెలిపారు.

నల్లగొండజిల్లా ఉపాధ్యాయ సంఘాధ్యక్షుడు శ్రీ కె. రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ, విద్యావిధానంలో పదేపదే జరుగుతున్న మార్పుల మూలంగా అటు ఉపాధ్యాయులకు, ఇటు విద్యార్థులకు కలుగుతున్న ఇబ్బందులను పేర్కొన్నారు.

నాగార్జునసాగర్ మండలంలోని పాఠశాలల నిర్వహణ బాధ్యతను ప్రభుత్వానికి అప్పగించడానికి ప్రయత్నాలుజరుగుతున్నాయనీ, ఆ విధమైనమార్పు జరిగేలోగా ఉపాధ్యాయుల సర్వీసును వెంటనే క్రమబద్ధంచేసి, అర్హులైనవారిని శాశ్వతపరచడం ముఖ్యావసరమని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

జిల్లా పరిషత్తు పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయుల సాధక బాధకాలను వివరిస్తూ జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వెంకటరెడ్డి మాట్లాడారు.

శ్రీ బాలస్వామి, శ్రీ చిప్పుకుల వెంకటేశ్వర్లు, శ్రీ గోలి వెంకట్రామయ్య, ఇతరులుకూడా ప్రసంగించారు

మండల సంఘం ఆర్థిక విషయాల కార్యదర్శి శ్రీ డి. కాళిశృష్ణమూర్తి అంతకుముందు నివేదిక సమర్పించారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ సుధాకర రావు వందన సమర్పణ చేసారు.

ఎలబోతారం యువజన సంఘం ఎన్నికలు

హైదరాబాద్, డిసెంబర్ 23

కరీంనగర్ జిల్లా జిల్లా ఎలబోతారం గ్రామయువజన సంఘం ఎన్నికలు ఇటీవల జరిగినవి దిగువ పేర్కొన్నవారు ఎన్నికైనారు.

ఎమిరెడ్డి లక్ష్మారెడ్డిఅధ్యక్షులు మల్లెత్తుల రామయ్య ఉపాధ్యక్షుడు మారం పోచయ్య ప్రధానకార్యదర్శి సుంచు లక్ష్మీనర్సయ్య సహాయ కార్యదర్శి చల్ల భూమిరెడ్డి కోశాధికారి, క్రీడా విభాగం కార్యదర్శి మారం వెంకటనర్సయ్య గ్రంథాలయ కార్యదర్శి వోలిం లింగారెడ్డి.

సహకారోద్యమంపై గట్టుదుద్దెనపల్లిలో చర్చాగోష్ఠి

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, డిసెంబర్ 23

గట్టుదుద్దెనపల్లిలో విశాల సహకార సంఘం వారి రైస్ మిల్లులో ఇటీవల సహకారోద్యమంపై జరిగిన చర్చాగోష్ఠికి సహకారశాఖ జాయింట్ రిజిస్ట్రార్ శ్రీ కె. సూర్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు.

శ్రీయుతులు పి.వి. మోహన్ ఎ.వి. రమణరావు, జాన్‌భూపతి, కె. నారాయణరావు, బి. లచవయ్య, వి. తాడేశ్వరరావు, డి. వెంకట్రామిరెడ్డి, ఎ. శ్రీరంగారావు ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.

జగిత్యాల కాలేజీలో తెలుగుసాహితీ సమితి ప్రారంభోత్సవం

జగిత్యాల, డిసెంబర్ 23

జగిత్యాల కళాశాలలో ఈనెల 19వ తేదీన డాక్టర్ సి నారాయణరెడ్డి గారు సాహితీ సమితి, నాటక సమితులకు ప్రారంభోత్సవము గావించినారు శ్రీ ఎం. రామగోపాలరెడ్డి గారు సభకు అధ్యక్షత వహించినారు. కళాశాలాధ్యక్షులు శ్రీ వి. కొండలరావు గారు అతిథులకు స్వాగతం చెప్పినారు. విద్యార్థి సంఘాధ్యక్షుడు ఎ. గంగారెడ్డి శ్రీ నారాయణరెడ్డికి స్వాగతమిచ్చారు.

శ్రీ నారాయణరెడ్డిగారు తనఉపన్యాసములో మానవ స్వభావముపై లలిత కళల ప్రభావమును ప్రాధాన్యమును వివరించారు చివరకు తమరచనలు కొన్ని వినిపించినారు కళాశాల విద్యార్థులు ఆడది, స్వయంవరములను రెండు నాటికలను ప్రదర్శించినారు. సాహితీ సమితి కార్యదర్శి ఎ. రాములు సుల వందన సమర్పణతో సమావేశము ముగిసినది.

నల్లగొండ, మెదక్ జిల్లాల యాదవ్ మహాసభలు

హైదరాబాద్, డిసెంబరు 23

నల్లగొండజిల్లా యాదవ మహాసభ ఈ నెల 15వ తేదీ రాష్ట్ర సంఘాధ్యక్షుడు శ్రీ జంగేటి బాలయ్యయాదవ అధ్యక్షతన జరిగినది. కొత్తగా నిర్మించిన యాదవ మందిరానికి శ్రీ పోలం వీరయ్య యాదవ్ ప్రారంభోత్సవం చేసారు.

శ్రీ ఎల్లావుల వెంకటేశ్వరరావు యాదవ్, శ్రీ గిరి బాళయ్యయాదవ్ సభలో ప్రసంగించారు.

జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ ఎ. నర్సయ్య వందన సమర్పణ చేసారు.

మెదక్ జిల్లా మహాసభ

మెదక్ జిల్లా యాదవ మహాసభ ఈ నెల 17వ తేదీ సిద్దిపేటలో పాల సరఫరా సహకారసంఘ కార్యాలయంలో జరిగినది. శ్రీ పోలం వీరయ్యయాదవ్ సభకు అధ్యక్షత వహించారు.

యాదవుల ఆర్థిక, సాంఘిక సమస్యలపై శ్రీ ఎ. రాజలింగయ్యయాదవ్, శ్రీ డి. హరిజారాయణ యాదవ్, శ్రీ గిరి బాళయ్యయాదవ్, శ్రీ ఎం. నర్సింహులు యాదవ్ సభలో ప్రసంగించారు.

జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ అయిలయ్య యాదవ్ వందన సమర్పణ చేసారు.

ప్రజ్ఞావంతుడైన ఫ్యాక్టరీ ఫోర్‌మన్ ప్రతిపాదన:

'నేను చేసే ప్రతివిషయంలోనూ సంతృప్తి పొందాలి

లేకపోతే ముట్టనే ముట్టను.

నాకు సిజర్స్ ఒకటే లేకపోతే ఏమీలేదు'



ఉత్సాహవంతులకు పూర్తి సంతృప్తి

అద్భుతమైన రుచి దానికదే సాటి.

సిజర్స్

ఎల్లప్పుడూ సంతృప్తినిస్తుంది

S 4483-1

ఆనందదాయకమైన సంక్రాంతికి బిన్నీ బట్టలు

ఎంతో అందమైనవి ఖర్చుతక్కువ!
ఎంతో నాగరీకమైనవి బాగామన్నేవి!
మీసొమ్ముకు మంచి విలువ!

రకరకాల డిజైనులు, రంగులు నేతల బట్టలలో మీకు మీ కుటుంబానికి కావలసిన విశిష్టమైన బిన్నీ బట్టలు కొనుక్కోండి.

బిన్నీ బట్టల శ్రేణి: "టెరిన్"తో మేళవింపబడిన సూటింగులు మరియు షర్టింగులు, ఫైన్ పాప్లిన్ మడతలుపోని ఆంటీ క్రీజ్ లేక డ్రిప్ డ్రై సూటింగులు, డ్రిల్లులు, టస్సూరులు, ఆసలైన శిల్కు చీరలు, కాట్స్‌వాల్, వగైరా.

AUTHORISED STOCKIST OF BINNY FABRICS

అనుమతితో ఈ సైనుబోర్డును ప్రదర్శించే బిన్నీ స్టాకిస్టుల వద్ద మీకు కావలసిన బిన్నీ బట్టలను కొనండి.

బిన్నీ-బట్టలకు పెట్టినది పేరు

ది బకింగ్ హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్
ది బెంగళూరు వర్సెస్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్
బిన్నీ & కో. లిమిటెడ్, మద్రాసువారి అంగ సంస్థలు



BY/4483

దేశంలో విద్యాబోధనకు ఉపగ్రహ వినియోగం

అమెరికా సహాయంతో ఏర్పాట్లు

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 23

భారతదేశంలో గ్రామాలలోని పాఠశాలలకు టెలివిజన్‌లో విద్యాకార్యక్రమాలు ప్రసారంచేసే నిమిత్తం ఒక ఉపగ్రహాన్ని అమెరికా భారత దేశానికి లభింపచేసే విషయమై ఈ రెండు దేశాలు పరిశీలిస్తున్నాయి.

ఐక్యరాజ్యసమితిలో అమెరికాముఖ్య ప్రతినిధి జేమ్స్ టి. పిగిన్స్ బుధవారంనాడు ఈ పథకం గురించి వెల్లడించారు. అంతరిక్ష సాంకేతికశాస్త్రాన్ని మానవుల ఉపయోగార్థ వినియోగించే విషయం గురించి చెబుతూ పిగిన్స్ ఈ సంగతిని బయటపెట్టారు. సర్వప్రతినిధి సభకాలుకు ప్రధాన రాజకీయ సంఘంలో అంతరిక్షాన్ని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించే విషయమై జరుగుతున్న చర్చలో పాల్గొంటూ అమెరికా ప్రతినిధి ఈ విషయం ప్రస్తావించారు.

భారత దేశంలో ప్రారంభించే యీ ప్రయోగ కార్యక్రమం "ఒక వర్ధమాన దేశం ఆధునిక వ్యోమ సాంకేతిక శాస్త్రాన్ని జాతీయ అవసరాలకు ఎట్లా వినియోగించగలదో నిరూపించ"గలదన్న ఆశాభావం అయన ప్రకటించారు.

అంతరిక్ష అన్వేషణ వినియోగాలలో అంతర్జాతీయ సహకారం కోరుతూ అమెరికా తన కృషిని కొనసాగిస్తుందని పిగిన్స్ చెప్పారు. ప్రపంచ వ్యాప్త వార్తా ప్రసారాల ఉపగ్రహ వ్యవస్థ గురించి వచ్చే ఫిబ్రవరిలో వాషింగ్టన్‌లో ఒక అంతర్జాతీయ సమావేశం జరుగనున్నట్టు కూడా ఆయన వెల్లడించారు.

అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ల ఉపగ్రహ వ్యవస్థలో 63 దేశాలున్నాయి. వాషింగ్టన్ మహాసభకు ఈ అన్ని దేశాలకు అహ్వానాలు పంపారు. సమితి దాని అనుబంధ సంస్థలలో సభ్యత్వం గల ఇతర దేశాలను పరిశీలకులుగా ఆహ్వానిస్తారు.

సమితి అంతరిక్ష విషయాల సంఘం ఉపగ్రహాలనుంచి భూతల ప్రసారకేంద్రాలకు నేరుగా ప్రసారాలు చేసే విషయంలో ఉండగల ఆర్థిక, సాంఘిక సాంస్కృతిక, న్యాయ తదితర అంశాలను పరిశీలించాలని అమెరికా ప్రతినిధి సూచించారు.

ఇటువంటి ప్రసారాలు విద్యా, తదితర కార్యక్రమాలకు చాలా విలువైనవి. కాగలవని మేమనుకొంటున్నాము" అని అన్నారు పిగిన్స్.

ఐక్యరాజ్యసమితి "దేశాలకు వ్యోమ సాంకేతిక విజ్ఞానం ఎప్పుడు ఏ విధంగా అభివృద్ధికి వినియోగపడగలదో తెలిపే సమాచారాన్ని అందివ్వగలదనీ, అందివ్వాలనీ" కూడా అమెరికా భావిస్తుందని పిగిన్స్ చెప్పారు.

జెట్ విమానాలు నడపడం నేర్పే సాధన

లండన్, డిసెంబర్ 23

విమానం ఆకాశంలో ప్రయాణిస్తున్నప్పటి పరిస్థితులను సృష్టించి పోరాటాలకు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగపడే క్షేత్రరక్షణ కాన్ పిటీసిమ్యులేటర్‌ను నిర్మించి అవ్వెవలసినదిగా వాకర్ సిడ్డలీ డైనామిక్స్ సంస్థకు పాన్ అమెరికన్ వరల్డ్ ఎయిర్ వేస్ కోరినదని దీని ఖరీదు సా 2,00,000 ఉంటుందని బోయింగ్ 747 జంబో జెట్ విమానంలోని రక్షణశాల పరికరాలతోనూ పనిచేసే పద్ధతిని నేర్పడానికి ఈ సిమ్యులేటర్ ఉపయోగపడుతుంది. 1969లో దీనిని న్యూయార్క్‌లోని పాన్ అమెరికన్ సంస్థ శాలూరు శిక్షణ కేంద్రాన్ని స్వాధీనం చేస్తారు.

దీని పేరు డాన్ట్-అనగా- డిజిటల్ ఎయిర్ క్రాఫ్ట్ సిస్టమ్స్ ట్రెయినర్. ఇందులో ఒక కంప్యూటర్ కూడా ఉంటుంది.

బ్రిటన్‌లో ఉత్పత్తి పెరుగుదల

లండన్, డిసెంబరు 28

బ్రిటిష్ పరిశ్రమలలో వస్తూత్పత్తి పెరుగుతున్నది. ఈ సంవత్సరం ఆగస్టు నుంచి అక్టోబరువరకూ మూడు నెలల్లో వస్తూత్పత్తి అంతకు ముందు మూడు నెలల్లో కంటే నూటికి 0-5 వంతులు పెరిగింది.

ఉత్పత్తి పరిశ్రమలలో వస్తూత్పత్తి నూటికి 0-8 వంతులు పెరిగినది.

1968 అక్టోబరులో పరిశ్రమలలో వస్తూత్పత్తి 139 పాయింట్లు. కిందటి సంవత్సరం అక్టోబరులో, కంటే 5 పాయింట్లు ఎక్కువ 1969 అక్టోబరులో ఉత్పత్తి పరిశ్రమలలో ఉత్పత్తి 142 పాయింట్లు-1967 అక్టోబరులో కంటే 8 పాయింట్లు ఎక్కువ.

యెల్లారెడ్డి తాలూకా ఆటలపోటీల బహుమతి ప్రదానోత్సవం

యెల్లారెడ్డి, డిసెంబర్ 23

యెల్లారెడ్డి తాలూకా ఆటల పోటీల సమాప్తి సందర్భంగా, క్లబ్బు ఆవరణలో ఏర్పాటు చేసిన ఉత్సవ లోస్థానిక పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎ. ఎక్కేరెడ్డి పోటీలలో గెలుపొందినక్రీడాకారులకు బహుమతులు పంచిపెట్టారు.

బహుమతుల ప్రదానం తర్వాత, సాంస్కృతిక కార్యక్రమం ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమం ప్రదర్శనలో ఉత్తమ నటులుగా ఎంపికచేసిన వారికి తహసీల్దారు శ్రీ మాదన్న బహుమతులు ప్రదానం చేసారు.

వి.డి.వో., తాలూకా ఆటలపోటీల సంఘం కార్యదర్శి అయిన శ్రీ ఎం. రామారావు వందన సమర్పణతో కార్యక్రమం సమాప్తమైనది.

తెనాలిలో సినిమా థియేటర్ల హర్తాళ్

తెనాలి, డిసెంబర్ 23

రాష్ట్ర శాసనసభ ఇటీవల ఆమోదించిన వినోదంపన్నుచట్టం సవరణబిల్లునిట్ల నిరసనసూచకంగా తెనాలి పట్టణంలో 8 సినిమాథియేటర్లను గత గురువారం నాడు మూసివేసారు.

గుంటూరుజిల్లా సినిమా థియేటర్ యజమానుల సంఘం పిలుపునుపురస్కరించి స్థానిక థియేటర్ యజమానులు ఒక రోజు థియేటర్లను మూసివేయడం ద్వారా ఆందోళన జరిపారు.

వినోదంపన్నుచట్టం సవరణ బిల్లుకు ఆమోదముద్ర వేయవద్దన్న విజ్ఞప్తి పత్రాన్ని గవర్నరుకు పరిశీలించడానికి గాను పట్టణ సినిమాథియేటర్ యజమానుల సంఘాధ్యక్షుడు, జిల్లాసంఘ ప్రతినిధులతోకలసి హైదరాబాదుకు పోతారని తెలియవచ్చింది.

విద్యార్థులను గ్రామాలకు తరలించడానికి చైనా అధికారుల చర్యలు

హాంకాంగ్, డిసెంబర్ 23 (రాయిటర్)

విద్యార్థులను, నిరుద్యోగులను గ్రామాలకు తరలించడానికి చైనీస్ అధికారులు మూడవ ఉద్యమం ప్రారంభించారు.

పెకింగ్ రేడియో నిన్న ప్రముఖ ప్రసారంగా పేర్కొంటున్న దానిలో ఈశాన్య ప్రాంతపు రాష్ట్రమైన కిస్సూలోని నగరవాసులు స్వచ్ఛందంగా గ్రామాలకు ఎలా తరలి వెళ్ళింది వివరించినది.

తిరిగి గ్రామానికి వచ్చండి అనేది మావోత్సే నినాదంగా పెకింగ్ పీపుల్స్ డైలీ సంపాదకుడు తన సంపాదకీయ వ్యాసంలో వివరించారు.

విద్యావంతులైన యువజనులు గ్రామస్థులు వెళ్ళి వైతాగం నుండి "అధ్యయనం చేయడం" అవసరమని మావో ఆదేశిస్తున్నట్టు ఆ పత్రిక వివరించినది.

ఈ పట్టణాలు నగరాలలో పార్టీ కార్యకర్తలు తదితరులు తమ పుత్రులను, పుత్రికలను హైస్కూలు లేక కాలేజీ విద్యాముగించగానే వచ్చివెళ్ళి గ్రామాలకు పంపించాలని ఆ పత్రికా సంపాదకుడు సలహా ఇచ్చారు.



అఖిల భారత హోమియోపతి వైద్యుల 17వ మహాసభల ప్రారంభోత్సవ సందర్భంలో మహాసభలను ప్రారంభించిన కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హాను అధ్యక్షుడు డాక్టర్ కె. బుగలకిశోర్‌ను మేయర్‌ను చూడవచ్చు దిగువ చిత్రంలో డాక్టర్ హర్నియన్ చిహ్నాన్ని మేయర్ శ్రీమతి కుముద్ నాయక్ ఆవిష్కరించడాన్ని ప్రక్క చిత్రంలో ప్రారంభోపన్యాసం చేస్తున్న కేంద్ర ఆరోగ్య మంత్రిని చూడవచ్చు.

అనంతపురంజిల్లాలో కరవు పనుల కొనసాగింపునకు వ్యవసాయ మంత్రి సుముఖత

అనంతపురం, డిసెంబర్ 23

వ్యవసాయ శాఖమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఆర్. విఠల్ రావు వ్యవసాయ శాఖ డైరెక్టరు శ్రీ టి. విశ్వనాథ రెడ్డి, వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇటీవల అనంతపురం జిల్లా పరిషత్ సమావేశమునకు హాజరైనారు.

జిల్లాపరిషత్ వైస్ఛైర్మన్ శ్రీ టి. రామచంద్రారెడ్డి వారందరికీ స్వాగతం చెప్పారు. విజ్ఞాపనపత్రం సమర్పించుటూ అశాలంగా వానలు కురిసినప్పటికిని కరువు నివారణ తగినట్లుకాదని. ఇప్పుడు మంజూరుచేసిన మొత్తము ఈ నెలాఖరుకు కూడా చాలదని వచ్చే సంవత్సరం మార్చి నెల ఆఖరు వరకు కరువు నివారణపనులు కొనసాగాలంటే ఇంకా 475 లక్షలు రూపాయలు కావలసివుంటుందన్నారు. రైతులకు అప్పాకాల తక్కావీ రుణాలు మంజూరుచేయుటకుగాను 25 లక్షలు ఇవ్వాలని కోరినారు.

తిమ్మారెడ్డి శ్రీ ఎ. చిదంబరరెడ్డి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అమెరికానుంచి సోయాబీన్ మాసె దిగుమతి చేసి జిల్లా ఫ్యాక్టరీలకు సరఫరా చేస్తున్నందున వేరుశెనగ పండించే రైతులు తమ పంటధరలు పడిపోయి నష్టపోతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 30 లక్షల ఎకరాలలో వేరుశెనగ పండించబడుతున్నదని, రాయలసీమలో 19 లక్షల ఎకరాలలో పండించబడుతున్నదని, కేవలం అనంతపురం జిల్లాలోనే 6 లక్షల ఎకరాలలో వేరుశెనగ పండించే రైతులు ధరలు పడిపోయి చితికి పోతున్నారన్నారు. విదేశాలనుంచి దిగుమతి చేస్తున్న సోయాబీను మానె నిషేధించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరాలన్నారు.

తుంగభద్ర ఎగువ కాల్వ ప్రాజెక్టులో నీరు నిల్వ మొదటి ఒప్పందం ప్రకారం 68 అడుగులు ఉండవలసినది పోయి ఇప్పుడు 60 అడుగులకు దించడం ఏ ఒప్పందం ప్రకారం జరిగిందో అర్థం కావడం లేదన్నారు. ఈరీతిగా నీటి మట్టం తగ్గించడంవల్ల పదివేల ఎకరాలకు నీరు చాలకుండా వస్తున్నదన్నారు.

విద్యుచ్ఛక్తి ఉత్పాదనవల్ల 80 గ్రామాలకు యిచ్చారు. కాని వచ్చే సంవత్సరం 20 గ్రామాలకే యిస్తున్నామని చెబుతున్నారు. అంటే మిగతా గ్రామాలకు మార్చిమే విద్యుచ్ఛక్తి యిస్తారన్నమాట. కరువుతో సతమతమవుతున్న ప్రాంతాలకు ప్రత్యేక సరుపాయం కల్పించాలని, ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

ఈజిల్లాలో వేరువేల బావులున్నాయి అచేతనావస్థలోనున్నాయి. కాని రాబోయే సంవత్సరం నీరు యిస్తే పోతుందని, లోతు త్రవ్వించుకొని రైతులు బ్రతుకుతారని, బావులలో జల పెరగడానికి బావినీరు నిల్వ చేయడానికి గట్టు వేసే పద్ధతి చురుకుగా సాగాలన్నారు.

శ్రీ చల్లా సుబ్బరాయుడు మాట్లాడుతూ అనంతపురం జిల్లాను ఇతర జిల్లాలకంటే తక్కువగా చూడడం జరుగుతున్నదన్నారు. శాశ్వత కరువునివారణ కోసం ఇచ్చే పెట్టుబడుల వ్యయంగా నేనున్నవనీ. కాని సాధారణంగా యిచ్చే తుంగభద్ర ఎగువకాల్వ ప్రాజెక్టు మొత్తము. ఇతరసాధారణ మొత్తాలన్నిటిని కలిపి పెద్ద మొత్తాలుగా చూపి కన్నీళ్లు తుడవడం జరుగుతున్నందుకు తన విచారాన్ని వ్యక్తపరచారు.

శ్రీ రంగయ్యశెట్టి మాట్లాడుతూ విద్యుచ్ఛక్తి యివ్వడానికి 12 శాతం గిట్టుబాటు పరకు అడ్డు పెట్టుతున్నారన్నారు. కరువు ప్రాంతములో ఇటువంటి విధానం రద్దుచేయాలన్నారు.

శ్రీయుతులు జి. నాగభూషణం ఇ. పి. రమణారెడ్డి, వై. సి. తిమ్మారెడ్డి, కె. రామచంద్రయ్య మొదలగు వారు కూడా మాట్లాడారు.

వ్యవసాయశాఖా మంత్రి శ్రీ తిమ్మారెడ్డి సమాధానంచెబుతూ ఇలాఅన్నారు. "ప్రభుత్వ పరిపాలనలో లోపాలు లేకుండా పోలేదు. వున్నాయి. ముఖ్యంగా మా శాఖలోనే కొంత స్థబ్దత వుందంటున్నాను. కాని దానిని అధిగమించడానికి ఇప్పుడిప్పుడే ప్రయత్నం చేస్తున్నాము.

ఇప్పుడు సాగుతున్న కరువుపనులు నిలబడకుండా చూస్తాము. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి నెలనుంచి పనులు లేక కూలీలు అవస్థపడతారు. కాబట్టి పనులు నిలువుదలచేయడమంటూ జరుగదన్నారు

విద్యుచ్ఛక్తి సరఫరాకు 12 శాతం గిట్టుబాటు విధానమనేది కరువుప్రాంతాలకు వర్తించకూడదని ఇదివరకు ముఖ్యమంత్రిగా వుండిన శ్రీ నీలం సంజీవరెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారూ సూత్రప్రాయంగా అంగీకరించినారే కాని యొక్కడో లోపం వున్నందువల్ల అమలు జరుగకుండా పోవున్నదన్నారు. ఈ విధంగా గిట్టుబాటుఉంచేసే పద్ధతి అమలు జరపాలన్న వాదన వీరలు మరింత పీడలుగా మారడానికి వున్నవారు మరికొంత ఆర్థించుకొనడానికి మాత్రమే తోడ్పడుతుందన్నారు.

రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీ విఠల్ రావుమాట్లాడుతూ అనంతపురంజిల్లాలో రాష్ట్రములోని అన్ని ప్రాంతాలకంటే కరువుబాధ యెక్కువగా వుందని గుర్తించినామని: ఆవిషయములో సంచేహము లేదని అన్నారు. పక్షపాత దృష్టితో వ్యవహరించనంలేదని, తక్కువగా డబ్బు మంజూరు చేయలేదని, ఒకవేళ అటువంటి పరిస్థితి వస్తే తప్పకుండా దిద్దుబాటుచేస్తామని అన్నారు.

వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ టి. విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ వర్షాపాతం తక్కువైనందున పడిన వర్షాన్ని నిలువుకోవాలని, అందుకు చెరువుకు గట్టు వేయడం, అడవులను పెంచడం జరుగుతుందన్నారు. సంవత్సరానికి ఒక ఎకరాలకు గట్టు వేయడం పద్ధతిపై 12 సంవత్సరాలలో ఈ జిల్లాలో గట్టు వేయడం పూర్తి అవుతుందన్నారు.

సీరునుమాసంగా వాడుకోవాలని మంత్రి శ్రీ తిమ్మారెడ్డి అంటూవుంటారని అది నిజమని. రబ్బీ సీజనులో వరి సంటకు నీరు యివ్వడం లాభాయిమన్నారు తక్కువనీరును ఉపయోగించి సంటలు పండించే విధానం చేపట్టాలన్నారు

శ్రీ వి. యస్. రామన్న మాట్లాడుతూ భూగర్భజలాల అన్వేషకులను నుగ్గురిని జిల్లా నుంచి ఇతర జిల్లాలకంటే తక్కువగా చూడడం జరుగుతున్నదన్నారు. శాశ్వత కరువునివారణ కోసం ఇచ్చే పెట్టుబడుల వ్యయంగా నేనున్నవనీ. కాని సాధారణంగా యిచ్చే తుంగభద్ర ఎగువకాల్వ ప్రాజెక్టు మొత్తము. ఇతరసాధారణ మొత్తాలన్నిటిని కలిపి పెద్ద మొత్తాలుగా చూపి కన్నీళ్లు తుడవడం జరుగుతున్నందుకు తన విచారాన్ని వ్యక్తపరచారు.

శ్రీ రంగయ్యశెట్టి మాట్లాడుతూ విద్యుచ్ఛక్తి యివ్వడానికి 12 శాతం గిట్టుబాటు పరకు అడ్డు పెట్టుతున్నారన్నారు. కరువు ప్రాంతములో ఇటువంటి విధానం రద్దుచేయాలన్నారు.

శ్రీయుతులు జి. నాగభూషణం ఇ. పి. రమణారెడ్డి, వై. సి. తిమ్మారెడ్డి, కె. రామచంద్రయ్య మొదలగు వారు కూడా మాట్లాడారు.

వ్యవసాయశాఖా మంత్రి శ్రీ తిమ్మారెడ్డి సమాధానంచెబుతూ ఇలాఅన్నారు. "ప్రభుత్వ పరిపాలనలో లోపాలు లేకుండా పోలేదు. వున్నాయి. ముఖ్యంగా మా శాఖలోనే కొంత స్థబ్దత వుందంటున్నాను. కాని దానిని అధిగమించడానికి ఇప్పుడిప్పుడే ప్రయత్నం చేస్తున్నాము.

ఇప్పుడు సాగుతున్న కరువుపనులు నిలబడకుండా చూస్తాము. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి నెలనుంచి పనులు లేక కూలీలు అవస్థపడతారు. కాబట్టి పనులు నిలువుదలచేయడమంటూ జరుగదన్నారు

విద్యుచ్ఛక్తి సరఫరాకు 12 శాతం గిట్టుబాటు విధానమనేది కరువుప్రాంతాలకు వర్తించకూడదని ఇదివరకు ముఖ్యమంత్రిగా వుండిన శ్రీ నీలం సంజీవరెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారూ సూత్రప్రాయంగా అంగీకరించినారే కాని యొక్కడో లోపం వున్నందువల్ల అమలు జరుగకుండా పోవున్నదన్నారు. ఈ విధంగా గిట్టుబాటుఉంచేసే పద్ధతి అమలు జరపాలన్న వాదన వీరలు మరింత పీడలుగా మారడానికి వున్నవారు మరికొంత ఆర్థించుకొనడానికి మాత్రమే తోడ్పడుతుందన్నారు.

జపాన్‌కు త్వరలోనే అగ్రరాజ్య ప్రతిపత్తి

ఫ్రెంచి జ్యోతిష్కుడి జోస్యం

పారిస్, డిసెంబర్ 23 (ఎఫ్‌పి)

రానున్న మూడేండ్లలో జపాన్ ప్రపంచంలో మూడవ అగ్రరాజ్యం కాగలదని ప్రముఖ ఫ్రెంచి జ్యోతిషుడు అలెన్ డాన్ చెబుతున్నారు

ఆయన అరబ్ - ఇజ్రాయిల్ యుద్ధాన్నీ, ప్రాంక్ విలువనుఫ్రాన్స్‌లో 1968లో తగ్గించబోదని చాలా కాలం ముందుగా జోస్యం చెప్పారు.

కొరియా యుద్ధం తరవాతలో వియత్నామ్ యుద్ధం కూడా వచ్చే సంవత్సరం తొలి మూడునెలల్లోగా పరిష్కారం కాగలదని ఆయన చెబుతున్నారు.

పాలనా సంస్కరణల సంఘంపై సుబ్రహ్మణ్యం విమర్శ

బెంగుళూరు డిసెంబర్ 23 (పిటిఐ)

పరిపాలనా సంస్కరణల సంఘం దారి తప్పినదనీ అదిపనిచేస్తున్న తీరు సవ్యంగా లేదనీ మాజీ కేంద్ర మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్య విమర్శించారు.

సంఘ సభ్యులపట్ల తన కోపం గౌరవం ఉన్నదని అయితే ఆ సంఘం పరిపాలనను కట్టుదిట్టం చేయడానికి వ్యవస్థలో చేయవలసిన మార్పులనుసూచించడానికి బదులు అనవసరమైన వివరాలలోకి వెళ్ళి కాలహరణం చేస్తున్నదని అన్నారు.

ప్రొఫెసర్ షేర్‌సింగ్ నగరానికి రాక

కేంద్ర విద్యాశాఖ సహాయమంత్రి ప్రొఫెసర్ షేర్ సింగ్, జనవరి 1వ తేదీన ఉదయం 8-30 గంటలకు విమానంలో మద్రాసునుండి ఇక్కడకు వస్తారు అదేరోజున సాయంత్రం 4-30 గంటలకు విమానంలో ఢిల్లీ వెళ్తారు

ఏప్రిల్ మే ప్రాంతంలో డిగాల్ భారత పర్యటన

బాట్లుడూ డిసెంబర్ 23 (పి. టి. ఐ.)

ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగాల్ వచ్చే మార్చి, ఏప్రిల్ నెలలో ఇండియా నేపాల్ దేశాలలో అధికార పర్యటన జరుపగలరనిసేపాల్ లోని ఫ్రెంచిరాయబారి జీన్ ఫ్రాంకాస్ అన్నారు

డిగాల్ ఆసియా దేశాల పర్యటన కార్యక్రమం రచన ఇంకా పూర్తి కాలేదు. తేదీల నిర్ణయం కూడా జరగలేదు.

డాక్టర్ డి. ఆర్. గాడ్గిల్ ఈ నెల 28న నగరానికి రాక

హైదరాబాద్ డిసెంబర్ 23

ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. ఆర్. గాడ్గిల్, ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 3-05 గంటకు విమానంలో ఢిల్లీ నుంచి ఇక్కడకు వస్తారు. 29వ తేదీన సాయంత్రం 4-30 గంటలకు విమానంలో ఢిల్లీ తిరిగి వెళ్తారు.

హైదరాబాద్‌లో డాక్టర్ గాడ్గిల్ ఉస్మానియా విశ్వవిద్యాలయం వద్ద భారత ఆర్థిక పత్రికల సంఘ వార్షికోత్సవాల సందర్భంగా జరిగే సదస్సుకు హాజరవుతారు.

శాస్త్రి ఫ్లయింగ్ క్లబ్ ప్రధానశిక్షకుడు కెప్టెన్ పి.జి. రెడ్డి మృతి

హైదరాబాద్ డిసెంబర్ 23 (పి.టి.ఐ.)

ఆంధ్రప్రదేశ్ ఫ్లయింగ్ క్లబ్ ప్రధాన శిక్షకుడు కెప్టెన్ పి. జి. రెడ్డి గత శుక్రవారంనాడు మృతి చెందారు ఆయన పూర్వం బ్రిటిష్ ప్రభుత్వ వైమానిక దళంలో పనిచేశారు. తదుపరి విమానయాన సంస్థలలో పని చేశారు.

బీహార్ జైలునుండి నలుగురు నేపాల్ ఖైదీల విడుదల

పాట్నా, డిసెంబర్ 23 (పిటిఐ)

అక్రమంగా భారత భూభాగంలోకి ప్రవేశించి, అనుమతి లేకుండా వ్యవసాయం ప్రారంభించిన పేరంపై రెండు నెలల క్రితం అరెస్టు చేసి బీహార్ రాష్ట్రంలో రెయిన్యాపై జిలాలో ఉంచిన నలుగురు నేపాలీలను విడుదల చేస్తారని ఇక్కడి అధికార ప్రకటన పేర్కొంటున్నది.

డాక్టర్ల ప్రైవేటుప్రాక్టీస్ నిషేధం సాంఘిక ప్రయోజనంకల చర్య

ప్రభుత్వంతో సహకరించాలని అసిస్టెంట్ సర్జన్లకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

వరంగల్, డిసెంబర్ 23 (పిటిఐ)

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ సివిల్ అసిస్టెంట్ సర్జన్ల రాష్ట్ర మహాసభలను ప్రారంభిస్తూ ప్రభుత్వోద్యోగులలో ఉన్న డాక్టర్ల ప్రైవేటు ప్రాక్టీసును ప్రభుత్వం నిషేధించడాన్ని గట్టిగా సమర్థించారు.

ఇది సాంఘిక ప్రయోజనకరమైన చర్యయనీ సమాజంలో అట్టడుగున ఉన్న నిరుపేదవర్గాలకుకూడా వైద్యసౌకర్యం విధిగా సమకూర్చడానికై తీసుకొన్న చర్యయనీ అయితే అంతమాత్రాన పేదలపట్ల డాక్టర్లు ఉపేక్ష వహిస్తున్నారని ప్రభుత్వం అనుమానిస్తున్నదని భావించరాదని ముఖ్యమంత్రి అన్నారు

ప్రజాస్వామ్యవ్యవస్థలోనయినా జనంలోని ప్రతిపాదనకి ఇతర పౌరులకు సేవచేయవలసిన కనీస బాధ్యత ఉంటుందనీ డాక్టర్లుగానీ, ఇంజనీర్లుగానీ పరిపాలకులుగానీ అది ఎవరికైనా ఈ కనీసబాధ్యత ఉంటుందనీ అయన అన్నారు.

ఇతరులకు సేవచేయడంవల్ల లభించే తృప్తి ఆనందం అమూల్యమైనదనీ అయన అన్నారు. అత్యుత్తమమైనశ్రేష్ఠమైనవృత్తులలో ఒకటైనవైద్యవృత్తిలో ఉన్న డాక్టర్లు, సాంఘిక ప్రయోజనకరమైన ఈ చర్యను విజయవంతం చేయడంలో తోడ్పడాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

వేతనంలో సగం మొత్తం జాన్ పార్టీసింగ్ అలవెన్సుగా ఇవ్వాలన్న సివిల్ అసిస్టెంట్ సర్జన్లకోరిక న్యాయమైనదేనని ముఖ్యమంత్రి ఒప్పుకున్నారు. అయితే సమాజంలోని సామాన్య మానవుని సంక్షేమం కోసమని వ్యక్తిగతం కొంత మానుకోవాలని సివిల్ అసిస్టెంట్ సర్జన్లను ఆయన అభ్యర్థించారు

ప్రైవేటు ప్రాక్టీసును నిషేధించే నిబంధనల ఏర్పాటు ఈ వ్యవహారాన్నంతటినీమూడు నెలలు సాగిన తరువాత సమీక్షించి అవసరమైన మార్పులు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ప్రణాళిక ప్రాధాన్యాలను బట్టి వీలయితే సివిల్ అసిస్టెంట్ సర్జన్ల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

కాకతీయ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. ధర్మారావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు పనిభారం రోజురోజుకు పెరిగిపోతున్నది కాబట్టి వారి ఉద్యోగం పరిస్థితుల మెరుగుదలకై చర్యలుతీసికొనాలని ప్రభుత్వానికి శ్రీ ధర్మారావు విజ్ఞప్తి చేశారు.

మన రాష్ట్రంలోని ఆస్పత్రులలో కొన్నిచోటులకోసం ప్రభుత్వం ఇతర రాష్ట్రాలలోని ప్రభుత్వాలకంటె అధికంగా ధనాన్ని వ్యయంచేస్తున్నప్పటికీ అవసరమైన కొన్నిచోటులన్నీ ఒక్కొక్క సమయంలో లభించడం లేదనీ, రోటు కంట్రాక్టు పద్ధతిద్వారా కొన్నిచోటులు భరిదుగిసే పరిస్థితి మెరుగుపడడమేగాక ఏటా 35 లక్షల రూపాయల వరకు అదా చేయవచ్చనీ, గ్రామాలలో డాక్టర్లకు వసతి సౌకర్యం తదితర సౌకర్యాలు సమకూర్చడానికి ఈ ధనాన్ని వినియోగించవచ్చని డాక్టర్ ధర్మారావు చెప్పారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు డాక్టర్ పి. వసంతరావు ప్రసంగిస్తూ, ఇటు ఆస్పత్రులలో డాక్టర్‌గా అటు వైద్యకళాశాలలో అధ్యాపకుడుగా ఒకే వ్యక్తి పనిచేసే ప్రస్తుత పద్ధతినిమార్చి ఈరెండిటినీ వేరుపర్చాలనికోరారు.

డాక్టర్ల ప్రైవేటు ప్రాక్టీసు నిషేధాన్ని తమ సంఘం సమర్థిస్తున్నదని ఆయన చెప్పారు.

ఉగ్రవాదుల చర్యలపై గోపాలన్ విమర్శ

(నవ పేజీ తరువాయి)

దేస్తున్నాయని అదేవిధంగా కార్మికుల లోని అన్ని వర్గాలకు చెందినఅసంఖ్యాక సమస్యలను కేరళ ప్రభుత్వ పురోగామిక దృక్పథంలో ప్రజాస్వామిక పద్ధతి పరిష్కరించడానికి పూనుకున్నందున కాంగ్రెసు ప్రభుత్వం కెడరిపోతున్నదని శ్రీ గోపాలన్ అన్నారు.

కేరళ, మద్రాసు ప్రభుత్వాలు మినహా దేశంలోని ఇతర కాంగ్రెసేతర ప్రభుత్వాలు ప్రజాస్వామిక, పార్టీల, అభివృద్ధి నిరోధక పార్టీల అవకాశవాద వ్యవస్థఘటనలేనని ఆయన అన్నారు.

కేరళ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దుష్ప్రచారానికి పూనుకున్నందున కేంద్ర న్యాయశాఖమంత్రి గోవిందమీనన్, ఉపప్రధాని మొరార్జీ దేశాయ్, కాంగ్రెసు అధ్యక్షుడు నిజలింగప్పలను ఆయను నిశితంగా విమర్శించారు.

కేరళ అల్లర్లఘటనలోని మిగిలా పార్టీల నిజాయితీ ప్రస్తావిస్తూ, ఈ పార్టీల మధ్య వీరికలు కల్పించడానికి కాంగ్రెసు నాయకులు చేసినయత్నాలు విఫలమైనాయనీ మార్క్సిస్టులనే వేరు చేయాలని మితవాద కమ్యూనిస్టులు, తదితరులు చేసిన యత్నాలను కూడా మార్క్సిస్టులు ఈ యత్నాలను సఫలంలో బట్టబయలు చేయడంవల్ల భగ్నమైనాయని గోపాలన్ అన్నారు.

ఉత్తర మలబార్‌లో ఉగ్ర కమ్యూనిస్టుల కార్యకలాపాల విషయంలోమాట్లాడుతూ ఈ తెలివి తక్కువ పనులలో పాల్గొన్నవారు అమెరికా సీ.ఐ.ఏ ఏజంట్లని తన పార్టీవారెవరూ అనలేదనీ అయితే కారిలో కొందరు గత చరిత్ర కళంకితమైనదనీ మరి కొందరేమో స్వార్థ పరశక్తులచేతిలో పడుతున్నారనీ, రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగకరమైన పరిస్థితి ఏర్పడిందని చెప్పి కేంద్రం జోక్యానికి వీలుకల్పించడానికి కుట్రచేస్తున్న స్వార్థ పరశక్తులకు ఈ వ్యక్తులు ఉపయోగపడుతున్నారని శ్రీ గోపాలన్ అన్నారు

ఉత్తరకేరళలో పెడదారిపట్టిన వారు త్వరలో దీనివల్లకాదు లేమిటో తెలుసుకుంటారనీ అప్పుడు కాని కనువిప్పు కలుగదని ఆయన అన్నారు.

పార్లమెంటరీ పద్ధతుల ద్వారా సోషలిజం సాధించవచ్చునని మార్క్సిస్టుపార్టీ విశ్వసించదని గ్రామీణ ప్రజల పోరాటాలను ముందుకు తీసుకొని పోవడంలో పార్లమెంటు ఒక పద్ధతిగా తోడ్పడుతుందని మాత్రమే మనమువిశ్వసిస్తున్నామని శ్రీ గోపాలన్ అన్నారు.

"పార్లమెంటరీపద్ధతుల ద్వారా సోషలిజం సాధించవచ్చునని మీ తవాదనియం, చోటాపోటేయా దేశాలను పార్టీలు ప్రజలలో కమ్యూనిస్టుపార్టీ వారు ప్రచారంచేస్తున్న భ్రమను మేము నమ్మలేము" అని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు నాయకులలో వరోవ్ప్రద్ధుడైన శ్రీ మహమ్మద్ అబ్దుల్ అంతకుముందు అరుణ విశ్వాసాన్ని ఎగురవేశారు. అరుణ పతాకధారులైన వలంటీర్లు వందన సమర్పణ చేశారు.

మహాసభ ప్రారంభంలో ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య తో పాటు పుచ్చలపల్లి సుందరయ్య తదితరులు రక్తపతాకాన్ని ఆవిష్కరించారు. రక్తప

కోర్టు ధిక్కారానికి ఖచ్చితమైననిర్వచనం

కేంద్రానికి పత్రికా సంపాదకుల మహాసభవిజ్ఞప్తి

బెంగుళూర్, డిసెంబర్ 23 (యు ఎన్ ఐ)

కోర్టుధిక్కారము నేరమని ఖచ్చితంగా నిర్వచించేందుకై శాసనాన్ని తగు విధంగా రూపొందించవలసిందిగా అఖిల భారత పత్రికా సంపాదకుల మహాసభ నేడు కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానించినది.

కోర్టుధిక్కారంపై రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లును సెలెక్టుకమిటీకి నివేదించడం జరిగింది. ఆ బిల్లు ప్రజలు, పత్రికలు ఆశిస్తున్నట్టుగా లేదని మహాసభ తీర్మానం పేర్కొంటున్నది.

వర్ధమాన సామాజిక శక్తులు, ప్రజాస్వామ్య సంస్థగా పత్రికా స్వేచ్ఛ అవసరాలను బిల్లును రూపొందించిన వారు దృష్టిలో ఉంచుకోలేదనీ, బిల్లులోని కొన్ని నిబంధనలు న్యాయస్థాన గౌరవం కాపాడడానికి విరుద్ధంగా దోహదం చేయకపోగా, స్వేచ్ఛాయుతంగా పత్రికలు పనిచేయడానికి తీవ్రంగా అవరోధం కల్పించేవిగా ఉన్నాయని తీర్మానం పేర్కొంటున్నది.

దేశంలోని వార్తా పత్రికా సంపాదకుల ప్రవృత్తి, అధికారాలు క్రమేణా తీవ్రమవుతుండడంపట్ల ఆందోళన వ్యక్తపరుస్తూ మహాసభ మరో తీర్మానాన్ని ఆమోదించినది.

పత్రికలోని సంపాదకీయ విభాగంపై సంపాదకుడు పూర్తి అధికారం కలిగి ఉండాలనీ, పత్రికాసంస్థ డైరెక్టర్ల బోర్డు విధానాలను నిర్ణయించవచ్చునని ఆపరిధిలో సంపాదకుడు యాజమాన్యం కోర్కెం చేయకుండా స్వేచ్ఛగా వ్యవహరించే వీలు ఉండాలని ఆ తీర్మానం పేర్కొంటున్నది.



కార్మిక విద్యాపథకంక్రింద ఏర్పాటయిన అధికారుల శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవంలో పాల్గొనడానికై వస్తున్న కేంద్ర కార్మిక మంత్రి శ్రీ హాథీసింగ్, రాష్ట్రగవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్‌ని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డిని ఈ చిత్రంలో చూడవచ్చు.

మానవజాతి సమస్యలకు ఏకైకపరిష్కారమార్గం అతీంద్రియ ధ్యానయోగం

దేశమంతటా 84 శిక్షణ కేంద్రాలు నెలకొల్పనున్నట్టు మహేష్‌యోగి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 23

మానవజాతి ఎదుర్కొంటున్న సమస్యలు, ఆధి బాధలన్నిటినీ అత్యంత సులభమూ, శాస్త్రీయమూ అయిన అతీంద్రియ ధ్యానయోగ సహాయంతో నివారించవచ్చునని మహేష్ యోగి నేటిక్కడి గాంధీభవనంలో జరిగిన బహిరంగ సభలో ఉద్బోధించారు.

మహేష్‌యోగి తన స్వంత విమానంలో బొంబాయినుండి నేడిక్కడికి వచ్చారు.

దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీరుద్రరాజు రామలింగరాజు బేగంపేట విమానాశ్రయంవద్ద మహేష్ యోగికి స్వాగతం చెప్పారు

వీటిక్స్ మొదలైన పాశ్చాత్యులూ ఇంకా చాలామంది శిష్యులుగాగల మహేష్‌యోగి గాంధీభవనం సభలో మాట్లాడుతూ సమాజానికి ఎప్పుడూ రాజకీయ, ఆర్థిక, సాంఘిక సమస్యలు ఉంటూనే ఉంటాయనీ అయితే ఈ సమస్యలను అధిగమించి క్రమంగా పురోభివృద్ధి సాధించడానికి పద్ధతిఉన్నదనీ అన్నారు.

"మనం ఒక స్థితిలో చాలాశాంతంగా ఉండకూడదు. ఎప్పటికప్పుడు అభివృద్ధి సాధిస్తూ ముందుకుసాగాలి. అతీంద్రియ ధ్యానయోగంలో సమస్యలను గురించి ఆలోచించకూడదు. మాను మాను దివ్య భావానుభూతిని పొందుతాము"-అని అత్యంత నిశ్శబ్దంగా వింటున్న సభికులనుద్దేశిస్తూ యోగి చెప్పారు.

"ప్రతివ్యక్తీ కూడా విశుద్ధమైన జ్ఞానం కలవాడుగానే జన్మిస్తాడు. అయితే ఈ సాధనాన్ని కనుగొనడానికి పద్ధతిని తెలుసుకోలేకపోతున్నాడు. అతీంద్రియధ్యాన యోగం ద్వారానే అది సాధ్యం అవుతుంది. ఆలోచన ఎక్కడి నుండి ప్రారంభమవుతుందో ఆమూల స్రోతస్సునైన మనస్సును నిలుపడమే అతీంద్రియధ్యానయోగం" అని మహేష్‌యోగి వివరించారు.

"అతీంద్రియ ధ్యానయోగంద్వారా ఆత్మశాంతిని పొందించగలగడమేగాక ప్రపంచ వ్యవహారాలు సమస్యల భారం నుండి విముక్తి పొందడం కూడా సాధ్యం అవుతుంది. ఈ ధ్యానపద్ధతి సోమరితనానికి ఆస్కారంలేని చైతన్య యుతమైన శాంతి సాధనకు దోహదం చేకూరుతుంది.

అతీంద్రియ ధ్యానయోగ బోధించడానికి దేశమంతటా 84శిక్షణకేంద్రాలు నెలకొల్పగలనని ఈ కేంద్రాలలో శిక్షకులను తయారుచేయడం జరుగుతుందని మహేష్‌యోగి ప్రకటించారు. మహిళా సంఘాలు సుమారు 8000 మందికి ఈ కేంద్రాలలో శిక్షణ ఇవ్వనున్నట్టు ఆయన తెలియజేశారు

రాజ్యసభలో గంటరగోళం

(1వ పేజీ తరువాయి)

పక్ష చర్చించాలని శ్రీ ఎ. పి. చటర్జీ మార్క్సిస్టు, శ్రీ జి. మురహరి వాదించారు. అడ్డిషనల్ రాజ్యాంగ సవరణ ఈ తీర్మానం రెండూ క్రమ విరుద్ధమేనని వాటిపై చర్చించడానికి వీలులేదనీ పి ఎస్. పి. సభ్యులు శ్రీ బాంకా బిహారీదాస్, శ్రీ మల్లాగోపిందరెడ్డి వాదించారు. కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బాలచంద్రమీనన్ కూడా అదే అభిప్రాయాన్ని ప్రకటించారు

రాజ్యాంగ రీత్యా ఈ విషయాన్ని విశదపరచేందుకు అటార్నీ జనరల్‌ను సభకు ఆహ్వానించాలని శ్రీ టి వాల్లాలన్ (డి.ఎమ్. కె) అన్నారు.

తీర్మానాన్ని, బిల్లును కలిపి చర్చించిన సందర్భాలు చాలా ఉన్నాయనీ అందులో సభా నిబంధనలకు గుర్తమనే ప్రశ్న క్రిలేదని మంత్రి శ్రీ కుర్షాఅన్నారు. ధర్మసందేహాలు పోట సభ్యులుచేస్తున్న ప్రశ్నలుగాలు తీర్మానం బిల్లు అంశాలకే సంబంధించి ఉంటున్నందున ఆ రెండూ పక్షికలలో ఉన్నట్లే నని శ్రీమతి అల్వా అన్నారు. శ్రీమతిఅల్వా రూలింగ్‌కు పట్టుపట్టు సభ్యులు ఒక్కుమ్మడిగా ఆక్షేపణ తెలిపారు.

బిల్లు ప్రతిపాదనే జరిగకముందు ఉపాధ్యక్షురాలు అవిధంగా ఎలాచెప్పగలరని శ్రీ జి. మురహరి ప్రశ్నించారు ఆర్డినెన్స్ ప్రస్తావనలపై చర్చగా భావించరాదని శ్రీ భూపేశ్ గుప్త అన్నారు. సభ్యుల దురూహలోల్లాలనీ ఒకసారి వ్యక్త పరచడం మంచిదనీ శ్రీమతి అల్వా అన్నారు

సభ నిబంధన ప్రకారం మీరలా చెబుతున్నారు? మీరు కొత్త పార్లమెంటరీ పద్ధతి ప్రవేశపెట్టజాలరు. మా అభిప్రాయాలను అధ్యక్ష స్థానంలోని వారి రూలింగ్‌ను తెలుసుకోవలసిందిగా ప్రజలకు ఉన్నది అదిఅయినూ బలుకపర్లామెంటు కాదు"అని శ్రీ భూపేశ్ గుప్త అన్నారు.

కీలకమైన తీర్మానాలపై చర్చించేందుకు సందర్భాలు చాలా ఉన్నాయని శ్రీమతి అల్వా అన్నారు.

ప్రశ్నపెట్టనికలను సభఎలాచర్చించగలదని శ్రీ జి. మురహరి తిరిగి సవాలు చేశారు. ఈ విధంగా తర్జనభర్జనలు సాగిన శ్రీ కుర్షాగారి వారి తీర్మానాన్ని ప్రవేశపెడుతూ ప్రభుత్వ ఆర్డినెన్స్ రాజ్యాంగ విరుద్ధమేనా ప్రజాస్వామ్య ఆశయాలకు వ్యతిరేకమని అన్నారు. కేంద్రప్రభుత్వ దృక్పథంలో పెరుగుతున్న నియంతృత్వ పోకడలను ఈఆర్డినెన్స్‌వ్యక్తపరచిందని ఆయనఅన్నారు.

యాత్రా వారోత్సవాల కార్యక్రమం

హైదరాబాద్, డిసెంబర్ 23

ఆంధ్రప్రదేశ్‌లో ఈ నెల 24 వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు యాత్రా వారోత్సవాలు జరుగుతున్నాయి. 24వ తేదీన సా 5-30 గంటలకు జూబిలీ హాలులో ముఖ్యమంత్రి ఉత్సవాలను ప్రారంభిస్తారు.

25 వ తేదీ సా. 6-30 గంటలకు వై. ఎం. సి ఎ లో జనసంబంధశాఖ సంచాలక్ శ్రీ బి. కృష్ణారావు యాత్రా విషయాలకు సంబంధించిన డాక్యుమెంటరీ చిత్రాల ప్రదర్శనను ప్రారంభిస్తారు. ఆరోజు మధ్యాహ్నం 2 గంటలకు జనసంబంధశాఖలోని రాష్ట్ర సమాచార కేంద్రంలో కళాశాల విద్యార్థుల కొరకు వ్యాసరచన పోటీ జరుగుతుంది.

హైదరాబాదులోని పోలీస్ టూర్స్ అండ్ ట్రావెల్స్‌వారు అబిడ్‌రోడ్డులోని రాజ్‌మహల్ హోటల్ వద్దనుంచి ఉ. 7 గంటలకు నాగార్జున సాగర్‌కూ, ఉ. 8 గంటలకు నగరంలోని దర్శనీయ స్థలాలకూ టూరిస్ట్ బసు లున్నదపుతారు. జనసంబంధశాఖకు చెందిన రాష్ట్రయాత్రిక సమాచార కేంద్రం నుంచి, ఉ. 8 గంటలకు, నగరంలోని దర్శనీయ స్థలాల సందర్శనకొరకు టూరిస్ట్ బసు నడుపుతుంది.

కార్యదర్శి కార్యాలయం

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
తేది 23.12.1968

స్థాయీ సంఘానికి చెందిన ఆరుగురు సభ్యుల సంతకాలతో కూడిన లిఖిత పూర్వకమైన రిక్విజిషన్‌ను పురస్కరించుకొని, హెచ్. ఎమ్. సి. చట్టం 1955 (చట్ట 2-1956) సెక్షన్ 88 (హెచ్) రీత్యా ఈ దిగువవిషయం చర్చించే నిమిత్త హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్వాస్థ్య సమావేశం 1968 డిసెంబర్ 25వ తేదీ శనివారంనాడు మధ్యాహ్నం 3 గంటలకు దారుల్ షఫా లోని కార్పొరేషన్ కార్యాలయంలో జరుగుతుంది.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆసిపన్ను విషయమై ఎమ్. సి హెచ్. కమిషనర్ కోట్ తిరిగి అప్పులు పిలుపు నిచ్చినందుకు అధికారులకు అధికారాన్ని సంక్రమింపచేయడం, హోర్డింగ్ నోటీసు తీర్మానం రద్దు, దానికై 19-12-1968 తేదీ నాటి స్థాయి సంఘ తీర్మానం నంబర్ 545. (గౌరవనీయులైన మేయర్ ఆదేశానుసారం)

(సం) కార్యదర్శి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా గానీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రిన్సిపల్ రిజిస్టర్డ్ ఆఫీసులో వున్న వాటాదార్ల పర్యవసభ్య సమావేశం మొకటి లోంబాయిలో అటోలో స్ట్రీట్‌లో వున్న బ్యాంకు స్థానిక ప్రధాన కార్యాలయంలో దిగువ తెలిపిన వ్యవహారాలను చూడటానికై బుధవారం 1969 జనవరి 29వ తేదీన మధ్యాహ్నం 4 గంటలకు జరుగును. దని ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

తమ డైరెక్టర్ పదవులను చి రాజీనామా చేసిన సెంట్రల్ బోర్డులో డైరెక్టర్లు శ్రీ కె. డి. ఖోట్సీ మరియు శ్రీ ప్రాణ్‌జీవన్ మధురదాస్ గార్గ్ స్థానే 1955 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టంలోని 19 (1) (సి) సెక్షన్ క్రింద సెంట్రల్ బోర్డుకు ఇద్దరు డైరెక్టర్లను ఎన్నుకొనుట.

(సం) వి.టి. దెహెజియా
చైర్మన్

బ్రతుకే భారమని బాధపడుతున్నయెడల
డాక్టర్ రాజ్ పుత్‌ను సంప్రదించండి

పూర్తిగా ఆరోగ్యక్షీణించిపోయి, నడుము నొప్పి తీవ్రతతో విసిగి ఇతర అనేక రకములయిన ప్రబలమైన వ్యాధులతో బాధపడుతున్న యెడల ప్రత్యేకమైన పద్ధతులతో వెంటనే నివారణ చేస్తారు సమయం: ఉదయం 8-00 నుండి రాత్రి 8 గంటలు; సెలవు లేదు

మేనేజర్
షాహి దవాఖానా
గన్‌ఫౌండ్రి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఎదుట

అమ్మకం అమ్మకం

16-12-68 నుండి 31-12-68 వరకు

క్రిస్మస్

నూతన సంవత్సరము

సందర్భంలో ప్రత్యేక తగ్గింపు

పిల్లల దుస్తులపైన 5%

పురుషుల దుస్తులపైన 10%

వెంటనే వచ్చి లాభం పొందండి

వేర్‌వెల్ ఎపేరల్స్
ఆర్. పి. రోడ్ సికింద్రాబాద్
ఫోన్ : 77471

సంపూర్ణ ఆరోగ్యం పొందండి !

నిపుణులు, విశ్వసనీయ ఉన్నత పేరు ప్రఖ్యాతిగాంచిన డా. మల్లిక్ గవర్నమెంట్ రజిస్టర్డ్ గారిని సంప్రదించండి నరముల బలహీనత, పైల్సు మొదలైన అనేక వ్యాధుల నుండి వెంటనే ఆరోగ్యం పొందుటకు డాక్టర్ గారు ప్రత్యేకమైన చికిత్సచేయుదురు. రాష్ట్రం చేరిన అనేక రోగులకు చికిత్సచేసి వారి పూర్ణ ఆరోగ్యం చేకూర్చారు. మీరు ఖర్చుచేసే డబ్బుకు తగిన సుఖం లభించి, గ్యారంటీగా చికిత్స జరుగుతుంది. సమయం: ఉదయం 8 నుండి 1-00 సాయం 5-00 గంటల నుండి 8 గంటల వరకు సంప్రదించవచ్చును.

మెడికల్ డిస్పెన్సరీ, నారాయణగూడ గాంధీ విగ్రహం పక్క షాజ్‌మహల్ హోటల్ అండ్ పేమధ్యన మొదటి అంతస్తు హైదరాబాద్

(B.A.P.)

వ్యాపార సరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

(కె. జయప్రకాశ్ రామ్‌అండ్ కం)

తేది 23-12-1968

(ఈ ధరలు క్వింటల్ అనగా 100 కిలోగ్రాములకు.)

తెల్ల జొన్నలు	95-00	100-00
చట్టి "	65-00	70-00
పచ్చ "	64-00	66-00
పసుపు	340-00	450-00
కందులు	100-00	108-00
ఎర్రకందులు చిన్నవి	90-00	92-00
పెసలు	90-00	95-00
మినుములు	85-00	92-00
సెనగలు	75-00	80-00
ఉలవలు నల్లవి	68-00	70-00
తెల్లము	85-00	110-00
బజ్జలు	65-00	66-00
తెల్లదలు	61-00	62-00
మక్కజొన్నలు	53-00	54-00
మిర్చి	180-00	200-50
చింతపండు	130-00	175-00
ఉలిగడ్డ	48-00	54-50
గోధుమలు	140-00	145-00
కుసుమలు	92-00	99-00
నువ్వులు	155-00	175-00
ఆముదాలు	92-00	100-00
పెద్ద కందిపప్పు	120-00	140-25
చిన్న కందిపప్పు	122-00	128-00
మినప పప్పు	120-00	132-00
పెసర పప్పు	127-00	128-00
సెనగ పప్పు	90-00	95-00
సిరిసెనగపప్పు	180-00	182-00
ధనియాలు (కొ)	80-00	108-00
ఇలాతి కాయ పిడ్డది	85-00	105-00
ఇలాతి పలుకులు పెద్దవి	150-00	155-00

కుటుంబ నియంత్రణకై గ్రామ ప్రాంతాలలో సౌకర్యాలు

న్యూఢిల్లీ డిసెంబర్ 23

గ్రామ ప్రాంతాలలో కుటుంబ నియంత్రణ రంగంలో పనిచేయడానికి వైద్యులకు ప్రోత్సాహం కల్గించేందుకు గాను గ్రామీణ కుటుంబనియంత్రణ, సంక్షేమ కేంద్రాలు ఉన్నచోట్ల వారికి పనితీ సౌకర్యం కల్పించాలని ఉద్దేశిస్తున్నారు కొన్ని నిర్దిష్ట అర్హతలున్న ఆయుర్వేదవైద్యులు మొదలైనవారిని కూడా ఈ రంగంలో నియమించాలని కూడా నిర్ణయించారు.

లఘు పరిశ్రమలకు ప్రభుత్వ సహాయం 70 కోట్లు హెచ్చింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 (పి. టి ఐ)

లఘు పరిశ్రమల రంగానికి ప్రభుత్వ సహాయం వర్తమానసంవత్సరంలో మరి 70 కోట్ల రూపాయల మేరకు అధికం కాగలదని పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు రాజ్యసభలో ప్రకటించారు

శ్రీ ఎ.డి. కులకర్ణి ప్రశ్నకుసమాధానమిస్తూ లఘుపరిశ్రమల పరపతి అవసరాలను తీర్చేందుకై ప్రత్యేకంగా మరో పెట్టుబడిసంస్థ ఏర్పాటు విషయం బాయిదా వేశామనీ బ్యాంకింగ్ వ్యవస్థపై సామాజిక నియంత్రణ విధానం వల్ల కలిగిన ఫలితాల పరిశీలన జరుగుతున్నదనీ, కొత్త విధానంవల్ల లఘు పరిశ్రమల రంగానికి చేకూరిన సౌకర్యాలను సమీక్షించగలమనీ ఆయన వివరించారు.

34 మందికి ఉపకార వేతనాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23

వైజ్ఞానిక శాస్త్ర విషయాలలో 1968-69లో పరిశోధన కొనసాగించేందుకు ఫెలోషిప్పులు ఇచ్చే నిమిత్తం విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం 34 గురు అభ్యర్థులను ఎన్నిక చేసింది. వీరిలో ఒక్కొక్కరికి నెలకు రూ. 500ల చొప్పున మిగతా 33 మందికి నెలకు 300ల రూపాయల చొప్పున ఇస్తారు. వీరిలో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన శ్రీ జి. ఎల్. నరసాయణ, పదార్థ విజ్ఞానశాస్త్రం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన శ్రీమతి వై. ఆర్. రావ్ కూడా ఉన్నారు.

ప్రైవేటుసంస్థలు నిర్వహిస్తున్న హరిజన హాస్టళ్ళ స్వాధీనానికి ప్రభుత్వ సంకల్పం

మంత్రి అరిగె రామస్వామి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ డిసెంబర్ 23

స్వచ్ఛంద సంస్థల అధ్వర్యంలో నిర్వహిస్తున్న హరిజన హాస్టళ్ళను క్రమేణా ప్రభుత్వ నిర్వహణ క్రిందకు కొనితీసుకొనాలని సంకల్పించినట్టు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అరిగె రామస్వామి నేడు అసెంబ్లీలో వెల్లడించారు.

ఈ హాస్టళ్ళ నిర్వహణలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని మంత్రిఅంగీకరిస్తూ, హాస్టల్ విద్యార్థులు గత శుక్రవారంనాడు అరిపిన సమ్మె మన్నించదగిన సమస్యలేనని అన్నారు.

అంటరాని కులాలలో హాస్టల్ భవనాలు నిర్మించడానికిగాను ప్రభుత్వం 7 లక్షల రూపాయలు మంజూరుచేసినదనీ, అ భవనాలనిర్మాణం పూర్తయినవెంటనే ఆ పట్టణంలోని అధ్వర్యంలోహాస్టళ్ళను నిర్వహించవలసిన అగత్యం ఉండదని శ్రీ రామస్వామి చెప్పారు.

హాస్టల్ విద్యార్థుల సమ్మెను వ్యతిరేకించడానికి కారణాలు తెలుపుతూ ఖాళీలేని విద్యార్థులకు సంబంధించినంత వరకు భోజనం చార్జీలను 20 రూపాయిలకు హెచ్చించారనీ, అదికాక స్కాలర్‌షిప్‌లు, ఇతర గ్రాంటులు ఇస్తూ ఉన్నారని మంత్రి పేర్కొన్నారు.

హాస్టళ్ళలో ఉన్న హైస్కూలు విద్యార్థులు బాలబాలికలు ప్రస్తుతం 18 వేల మంది ఉన్నారనీ, వారి భోజనం కర్చులను తలకు ఒకరూపాయిల వంతున పెంచవలసినా, దాదాపు 40 లక్షల రూపాయిల అదనపు వ్యయం కాగలదనీ, అస్థికి ప్రభుత్వపు సమ్మతిపు ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సాధ్యం కాదని శ్రీ రామస్వామి చెప్పారు.

రాష్ట్రంలోని హైస్కూల్లు కులాలు, ఇతర వెనుకబడిన తరగతులవారి నిష్ఠిగతులను మెరుగు పరచడానికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తున్నదనీ, హరిజనాభ్యుదయ కార్యక్రమాలపై 1965 లక్షల రూపాయిలు, లక్షికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధికి సుమారు 8 లక్షల రూపాయిలు ప్రభుత్వం కర్చు చేస్తున్నదని మంత్రి పేర్కొన్నారు

హరిజనులు, ఇతర వెనుకబడిన తరగతులవారి నిష్ఠిగతులను మెరుగు పరచడానికి ప్రభుత్వం అమలు జరుపుతున్న చేపట్టిన్న వివిధ కార్యక్రమాల దృష్టితో చూచినట్టయితే, హాస్టల్ విద్యార్థులు సమ్మెకు చేయడం గానీ, సమ్మెకు వారిని ఇతరులు ప్రోత్సహించడం వారి శ్రేయస్సమర్థనీయంకాదని శ్రీ రామస్వామి చెప్పారు

పరాకాష్ఠ నందుకున్న కమిషనర్-స్థాయీ సంఘం విషాదం

ప్రభుత్వ సంజాయిషీ నోటీసు పరిశీలనకు కార్పొరేషన్ ప్రత్యేక సమావేశానికి అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 23

కొంతకాలంగా ఎడమొగం పెడమొగంగా ఉంటున్న హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎన్. రామన్న, స్థాయీసంఘంసభ్యులు ఇంకా అనేక సమస్యలపై పరస్పర విరోధాలకు దారితీశారు ఉన్నారు.

ఆస్తులపై పన్ను పునర్నిర్ణయానికి సంబంధించిన రెండు తీర్మానాలను రద్దు చేయడంపై రాష్ట్రప్రభుత్వం జారీచేసిన సంజాయిషీనోటీసును గురించి చర్చించడానికి కార్పొరేషన్ సర్వసభ్యసమావేశం పర్యాటుచేయాలని సలుగురు స్థాయీసంఘ సభ్యులు మేయర్ నుంచి రాసిన లేఖతో ఉపయవిషయాలు పట్టుదలలు మళ్లీ ముందుకు వచ్చాయి.

అధికారులు తమ ఇష్టానుసారం పక్షపాతంగా పన్నుల పునర్నిర్ణయం చేస్తున్నారన్న కారణంగా అసిస్టెంటు అసెస్సర్లు, కలెక్టర్లు, వాల్యుయేషన్ ఆఫీసర్లకు కమిషనర్ అధికారాలను దత్తం చేయడానికి తెలిపిన ఆమోదాన్ని ఉపసంహరించుకొంటూ కార్పొరేషన్ స్థాయీసంఘం అరుమాసాల క్రితం తీర్మానించింది.

కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం ఈ తీర్మానాన్ని ఆమోదిస్తూ వాల్యుయేషన్ ఆఫీసర్లకు నిర్దేశ సూత్రాలను విధిస్తూ అప్పటి కమిషనర్ 1964 లో జారీచేసిన సర్క్యులరును అమలుపరచాలని కమిషనర్‌ను మరో తీర్మానం ద్వారా ఆదేశించింది.

ఈ ఉభయ తీర్మానాల నెందుకు రద్దుచేయరాదో సంజాయిషీ కోరాలని కోరుతూ ప్రభుత్వం కార్పొరేషన్ సర్వసభ్య సమావేశానికి,స్థాయి సంఘానికి నోటీసులు జారీచేసింది.

ప్రభుత్వం సంజాయిషీ నోటీసులు జారీచేయడానికిముందు ప్రభుత్వానికి కమిషనర్ రెండు ఉత్తరాలు వ్రాశారని ఒక స్థాయీ సంఘ సభ్యుడు చెప్పారు.

ఆ రెండు ఉత్తరాలనుస్థాయీసంఘం తరువాత సమావేశంలో అనగా డిసెంబర్ 18 నాటి సమావేశంలో కిట్టాలని డిసెంబర్ 18న స్థాయీ సంఘం ఏకగ్రీవ తీర్మానం ద్వారా ఆదేశించింది.

కమిషనర్ తన రెండు ఉత్తరాలను స్థాయీ సంఘం ముందు పెట్టినట్లయితే ప్రభుత్వం జారీచేసిన సంజాయిషీ నోటీసులకు సమాధాన మివ్వడంలో జరిగే జాప్యానికి కమిషనర్దే బాధ్యుడు కాగలదని స్థాయీ సంఘం స్పష్టం చేసింది.

కాని కమిషనర్ కానుకానీ ఉత్తరాలు రహస్యమైనవి కాబట్టి స్థాయీ సంఘంముందువాటిని పెట్టాలన్న నిర్బంధ మేంకాదని న్యాయవైఖరి ఉట్టిపడే తన సమాధానంలో కమిషనర్ శ్రీ రామస్వామి అన్నారు.

ఉత్తరాలు కావాలని అడగడానికి స్థాయీసంఘానికి చట్టరీత్యా హక్కులేదు అని కమిషనర్ శ్రీ రామస్వామి "ఆంధ్రభూమి" ప్రతినిధితో అన్నారు. ఏమైనా స్పష్టీకరణలు కావాలంటే స్థాయీసంఘం ప్రభుత్వానికి వ్రాయవచ్చు.

కమిషనర్ స్థాయీసంఘం వివాదం గురించి ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఇ. వి. పద్మనాభన్‌ను అభిప్రాయం తెల్పమని అడుగగా కార్పొరేషన్‌కు చెందిన ఏలంగం ఆమోదించిన తీర్మానాన్నైనా హెచ్.యం.సి. చట్టానికి వ్యతిరేకంగా ఉన్నట్లయితే సంజాయిషీ కోర అధికారం ప్రభుత్వానికి ఉన్నదని ఆయన అన్నారు.

కార్పొరేషన్ సమావేశం పర్యాటు చేయాలని సలుగురు స్థాయీ సంఘ సభ్యులు రాసిన అభ్యర్థన తప్పు అని ఆయన అన్నారు.

సర్వసభ్యసమావేశం, స్థాయీసంఘం రెండు వేర్వేరు సంస్థలు సంజాయిషీ నోటీసులకు ఇవి రెండూ వేర్వేరు సమాధానాలివ్వవలసి ఉంటుందని ఆయన అన్నారు.

ప్రత్యేక సర్వసభ్య సమావేశం పర్యాటు చేయాలన్న అభ్యర్థన పత్రంపై శ్రీ టి. గోవిందసింగ్, శ్రీ సయ్యద్ రహమత్ అలీ, శ్రీ ఎస్. యాదగిరి, శ్రీ ఎం రామచంద్రయ్య సంతకాలు చేశారు.

కోరమ్ లేనందున కార్పొరేషన్ సమావేశం వాయిదా

హైదరాబాద్, డిసెంబర్ 23

క్రితంసారి వాయిదాపడి నేడుజరుగవలసిన హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సమావేశం కోరమ్ లేకపోవడం మూలాన జరుగలేదు

సమావేశం సమయానికల్లా సభలో కొద్ది మంది సభ్యులు, కొందరు శ్రేయోకులు, ఇద్దరు పత్రికా ప్రతినిధులు ఉన్నారు. అరగంట సేపటివరకూ సభ్యులు రాకపోవడానికి ఆశ్చర్య పడుతూ కూర్చున్నారు.

సమావేశం మూడింటికి ప్రారంభం కావలసింది. 3-30కు ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ కె. ఆర్ అబ్బయ్య కార్పొరేషన్ కార్యదర్శి శ్రీ యం. నరసింగరావును ఉద్దేశిస్తూ కోరమ్‌లేదు గమక సభను వాయిదా వేయాలని సూచించారు.

తరువాత 5 నిమిషాలకు మేయర్ శ్రీమతి కుముద్ బాయిక్ సమావేశాన్ని వాయిదావేశారు.



కోరేవి డిపిఎఫ్ పంపులు!

లోను అని నిజమే-ఫలవంతమైన పంటకు సరియైన యోజన డి. పి. ఎఫ్. పంపుల వల్ల సకాలంలో నమ్మకమైన నీటి పారుదల కావలెను. డి. పి. ఎఫ్. పంపులు అంతేకాని ఎకరాల భూములకు నీటి సరఫరాను సమకూర్చును...మీ పొలములకు మీకు కావలసినప్పుడల్లా, మీకు ఎప్పటికు కావలెనంటే ఏకైక ఆమ్మే ఏజెంట్లు :

అప్పులకు సమృద్ధిగా నీళ్ళ ను సరఫరా చేయును డి. పి. ఎఫ్. పంపులు జీవిత కాలమంతా అవసరమైన పెట్టుబడి, ఇంతా అదనపు మనుగడములు :

- దృఢమైన నిర్మాణం
- సామర్థ్యంగా పనిచేయును.
- దక్షమైన సమూనా
- అరుగదు, విరుగదు.
- నిరాటంకంగా పనిచేయును,

తెలిసినట్లే.
నేడే డి పి ఎఫ్ పంపును కొనండి!

DPF
నిర్మించువారు:
దండాయుధపాణి పౌండ్రీ
ప్రైవేట్ లిమిటెడ్, కోయంబత్తూర్

బాట్లీబాయ్
రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్
10.16.456, మున్సిపల్ ఆఫీసు రోడ్, విజయవాడ

BB 178 TL

సహత్-(ముషీరాబాద్)
ఫోన్: 72461
నేడే చూడండి
ఉదయం 10-30 గం.
విజయ వారి
సి. ఐ. డి.
(పలు సు)
తా॥ యస్.టి. రామారావు గుమ్మడి, రెలంగి, జమున, పండరీబాయి వగైరా

అంజలి
రోజు ఉదయం 10-30కు
ప్రత్యేక ఆట
విప్రనారాయణ
నాగేశ్వరరావు, భానుమతి, రేలంగి

4వ సంయుక్త వారం
ఎవరు మొనగాడు?
మోడరన్ థియేటర్స్ 106వ చిత్రం
నేడే చూడండి!
కాంతారావు రాంమోహన్ ప్రభాకరరెడ్డి త్యాగరాజు చలం సత్యనారాయణ రాజశ్రీ జానకి
బసంత్-హైదరాబాద్
అంజలి-సికింద్రాబాద్
రోజువారీ ఆటలు 2-30, 6-30, 9-30
శ్రీ దుర్గాకామందిర్-వరంగల్
విజయసినిమా-నిజామాబాద్

నేడే చూడండి!
సుహామూద్ ప్రొడక్షన్స్ వారి
పడి సన్
(ఈస్ట్‌మన్ కలర్)
పతేషన్
సుశీల్ దత్, సాయిరాబాను, మహమూద్, జహీర్ కుమార్, ఆగా, ముక్రి, ఓం ప్రకాశ్.
దర్శకత్వం: జ్యోతిస్వరూప్
సంగీతం: రాహుల్ దేవ్ బర్మన్
జమరుద్—కృష్ణ
హైదరాబాద్
కల్పనా—మినర్వా
సికింద్రాబాద్
ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30
—రాజశ్రీ సర్క్యూట్ (ప్ర)లి. రిలీజ్

కమల్-హైదరాబాద్
నేడే చూడండి
ఉదయం: 11-30 గం
వాగ్దానం
తా॥ ఎ. నాగేశ్వరరావు గుమ్మడి, పద్మనాభం, కృష్ణకుమారి వగైరా

రాజేశ్వర్-సికింద్రాబాద్
నేడే చూడండి
ఉదయం 10-30 గం.
రాణి రత్నప్రభ
తా॥ యస్.టి. రామారావు, గుమ్మడి, రేలంగి, అంజలి, సంధ్య వగైరా

2వ దిగ్విజయవారం!
కావ్యకృష్ణ, ఎన్.ఎ.టి. కంబైన్స్
శ్రీకృష్ణ పాండవీయం
ఎన్. టి. రామారావు కృష్ణుడుగాను దుర్యోధనుడుగాను
ద్విపాత్రాభినయం చేసిన మహోజ్జ్వల చిత్రం—
కాంతారావు, కె. ఆర్. విజయ, ఎస్. వరలక్ష్మి
నిర్మాత: ఎన్. త్రివిక్రమరావు
స్క్రీన్‌ప్లే దర్శకత్వం: ఎన్. టి. రామారావు
కమల్-హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
—ఎన్.ఎన్.ఎ.పి. రిలీజ్

Printed by K. R. Parabhakar, for the Proprietors of the Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal M.E.E. Editor: Gora Sastry.

రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులతో మంత్రి పూర్ణాచా ఘర్షణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 (పి.టి.ఐ)

రాజ్యసభలో నేను రైల్వేమంత్రి శ్రీ సి.ఎం. పూర్ణాచాకు, శ్రీ భూపేశ్ గుప్త ఇతర ప్రతిపక్ష సభ్యులకు మధ్య ఘర్షణ సంభవించినది.

ప్రభుత్వ విధానాలకు సంబంధించి సంతవరకు మాత్రమే మంత్రి పార్లమెంటుకు జవాబుదారని, నిర్వహణకు సంబంధించిన వివరాలకు మంత్రి ప్రత్యక్షంగా జవాబుదారుడని శ్రీ పూర్ణాచా ప్రకటించడం ప్రతిపక్ష సభ్యులతో ఘర్షణకు దారితీసినది.

రైల్వేస్ లాకపోకలు, రైలు ప్రమాదాలకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానమిస్తూ మంత్రి పై విధంగా రిమార్కు చేసారు.

శ్రీ పూర్ణాచా వ్యక్తీకరించిన "సిద్ధాంతం" అంగీకృత పార్లమెంటరీ విధానాలకు విరుద్ధమైనదని శ్రీ భూపేశ్ గుప్త మిత కమ్యూనిస్టు అభ్యంతరం ప్రకటించారు. రైల్వేస్ లాకపోకలకు సంబంధించిన విషయమైనా మరోవిషయమైనా రైల్వేలకు సంబంధించినంతవరకు అన్ని విషయాలకు తాను జవాబుదారని విషయాన్ని మంత్రి గుర్తించాలని శ్రీ భూపేశ్ గుప్త అన్నారు. శ్రీ భూపేశ్ గుప్త అభిప్రాయాన్ని మరికొందరు ప్రతిపక్ష సభ్యులతో పాటు కొందరు కాంగ్రెస్ సభ్యులు కూడా సమర్థించారు.

రైల్వేస్ లాకపోకలకు సంబంధించిన విషయాలలో "ప్రత్యక్ష బాధ్యత ఎవరిది? పరోక్షపు బాధ్యత ఎవరిది?" మంత్రి తెలియ చేయాలని జనసంఘ్ గ్రూపు నాయకుడు శ్రీ పీతాంబర్ దాస్ ప్రశ్నించారు.

విస్తృతస్థాయి జనసమ్మతం పొందిన రైలు ప్రమాదాన్ని పురస్కరించుకొని, స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి మంత్రి పదవికి రాజీనామాచేయడం ద్వారా నైతికప్రమాణాన్ని నెలకొల్పారని శ్రీ భూపేశ్ గుప్త, శ్రీ రాజనారాయణ (ఎస్.ఎస్.పి) శ్రీ ముల్కాగోవిందరెడ్డి (పి.ఎస్.పి) పేర్కొన్నారు.

తన మంత్రిత్వశాఖకు సంబంధించిన విషయాలలో జరిగే లోటుపాట్లు అన్నిటికీ బాధ్యతనుండి ఏ మంత్రిఅయినా తప్పించుకోలేడని శ్రీ గోవిందరెడ్డి అన్నారు.

రైల్వేల నిర్వహణలో ఏది సంభవించినా మంత్రిరాజీనామా చేయాలని తాను కోరబోనుకాని, మంత్రి బాధ్యత గురించి శ్రీ పూర్ణాచా ప్రకటించిన వాదం విస్తారమైనదనీ, ఇదివరకెన్నడూ కనీవిని ఎరుగనివిషయమనీ ఆ వాదనను ప్రతిఘటించడం అవసరమనీ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ అర్జున్ ఆరోరా అన్నారు.

ప్రశ్నోత్తరాల సమయంలో సమాచారం తెలియపరచవచ్చునేకాని విధానాలను వివరించలేమని శ్రీ పూర్ణాచా అన్నారు.

ఈ విధంగా మంత్రి తప్పించుకుపోవటానికి వీలులేదని శ్రీ భూపేశ్ గుప్త అన్నారు. ఈ విషయమై చైర్మన్ రూలింగ్ ఇవ్వాలనికూడా సభ్యులు విజ్ఞప్తి చేశారు.

విధానాలకు సంబంధించిన విషయాలను ప్రశ్నోత్తరాల సమయంలో చర్చించరాదనీ, అట్టి విషయాలను బడ్జెట్ చర్చలలో ప్రస్తావించవచ్చునని శ్రీ వి. వి. గిరి అభిప్రాయం వెలిబుచ్చారు.

రాష్ట్ర వ్యవసాయశాఖ మాజీ డైరెక్టర్ రాయ్ పృథ్వీరాజ్ కాలధర్మం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 23

కొరమాండల్ ఎరువుల కంపెనీ వ్యవసాయ విషయాల సలహాదారు, రాష్ట్ర వ్యవసాయశాఖ మాజీ డైరెక్టరు అయిన శ్రీ రాయ్ పృథ్వీరాజ్ నిన్న ఇక్కడ కాలధర్మం చెందారు. ఆయన వయస్సు 65 సంవత్సరాలు.

నేడు పురానాపూల్ శ్మశాన వాటికలో శ్రీ పృథ్వీరాజ్ భౌతిక కాయానికి అంత్యక్రియలు జరిగాయి. ప్రభుత్వ ఉన్నతాధికారులు, వ్యాపారస్తులు, ఇతరులు పెక్కుమంది అంత్యక్రియలకు హాజరైనారు. శ్రీ పృథ్వీరాజ్ జ్యేష్ఠ పుత్రుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ కార్యదర్శి అయిన శ్రీ వామనరాజ్ నక్సేనా తండ్రి భౌతిక కాయానికి అంత్యక్రియలు జరిపారు.

శ్రీ రాయ్ పృథ్వీరాజ్ హైదరాబాద్ నగరంలో ప్రాచీన కాయస్థ కుటుంబంలో జన్మించారు. ఆయన రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్‌గా పదవి విరమణచేసిన అనంతరం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ స్పెషల్ ఆఫీసర్‌గా నియమితులైనారు. ఆ పదవిలో ఉన్నప్పుడు వ్యవసాయ విశ్వవిద్యాలయం స్థాపనకుసంబంధించిముసాయిదా పథకాలను, నియమావళిని రూపొందించారు.

శ్రీ పృథ్వీరాజ్‌కు ముగ్గురుకుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

మాజీ డైరెక్టర్ మృతిపట్ల సంతాప సూచకంగా వ్యవసాయశాఖ డైరెక్టర్ కార్యాలయాన్ని నేడు మూసివేశారు. డైరెక్టర్ కార్యాలయం అధికారులు, సిబ్బంది సమావేశమై శ్రీ పృథ్వీరాజ్ మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ తీర్మానం ఆమోదించారు.

నేటిసాయంత్రం కొరమాండల్ ఎరువుల కంపెనీ సిబ్బంది సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ ప్రసంగిస్తూ, శ్రీ పృథ్వీరాజ్ మృతికి సంతాపం ప్రకటించారు.

కేంద్ర ప్రభుత్వం ఆస్తులపై కార్పొరేషన్ పన్ను విధింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 23

కేంద్రప్రభుత్వం ఆస్తులపై పన్ను విధింపు, ఇంకా ఇతరసమస్యలపై జరిగే డిసెంబరు 26 నుండి 28 వరకు జరుగనున్న అఖిలభారత మేయర్ల మహాసభలో చర్చిస్తారు.

అన్నిప్రధాన నగరాలలోను 1970 సంవత్సరకల్లా మురికివాడలను తొలగించడానికి మునిసిపల్ కార్పొరేషన్లకు పోలీసు బలగం కావాలన్న విషయం కూడా ఈమహాసభలో చర్చకు వస్తుంది.

రోడ్లను వాడే ప్రయాణీకులపై పన్ను విధించే విషయంకూడా ఈమహాసభలో ఆలోచిస్తారు.

నైలాన్‌ముడి పదార్థం తయారీకి గుజరాత్‌లో ఫ్యాక్టరీ

పనాజీలో నిర్మాణం ప్రారంభం

పనాజీ, డిసెంబర్ 23 (పి. టి. ఐ)

నైలాన్ వస్త్రాలు తయారు చేయడానికి ఉపయోగపడే కాప్రోలాక్టమ్ ఉత్పత్తి కేంద్రం నిర్మాణ కార్యక్రమం వచ్చే జూలైలో ప్రారంభ మౌతుంది. నిర్మాణ కార్యక్రమం రెండు సంవత్సరాలలో పూర్తవుతుంది.

20 కోట్ల రూపాయల వ్యయంతో గుజరాత్ ప్రభుత్వం యీ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నది.

ఈ ఫ్యాక్టరీ రోజుకు 20 టన్నుల కాప్రోలాక్టమ్ తయారు చేస్తుంది. దాని వల్ల దేశానికి ఆదా అవుతున్న విదేశీమారకద్రవ్యం ఆదా అవుతుంది. ఇదిరోజుకు 150 టన్నుల అమోనియం సల్ఫేట్ కూడా తయారుచేస్తుంది.

ఈ ఫ్యాక్టరీ కావలసిన బెంజీన్ ముడిపదార్థాన్ని గుజరాత్ రిఫైనరీ సరఫరా చేస్తుంది.

'కేరళ ఘటనలపై న్యాయ విచారణ అనవసరం'

మార్క్సిస్టుపార్టీ నాయకుల ప్రకటన

త్రివేండ్రం, డిసెంబర్ 23 (యుఎన్ఐ)

కేరళ పోలీసు స్టేషన్లపై ఇటీవల నక్సల్ బారి వాదులు జరిపిన దాడులకు సంబంధించి న్యాయవిచారణజరపవలసిన అవసరంలేదనీ, అవి కేవలం దర్యాప్తు జరగవలసినవే తప్ప విచారణ జరగవలసినవి కావని మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీయుతులు జ్యోతిబాసు, పి. రామమూర్తి అన్నారు.

అలాగే ఆ దాడులగురించి అతిశయోక్తితో కూడిన ప్రచారంసాగినదని నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ వ్యాఖ్యానించారు.

తీవ్రవాదుల సవాలును మార్క్సిస్టు పార్టీ ఎదుర్కొని వారి ఎత్తుగడలను వమ్ముచేసినదని ఆనాయకులు చెప్పారు.

సి.ఐ.ఎ. సి.ఐ.బిల ప్రేరేపన హస్తం ఉన్నట్టు అనుమానిస్తున్నారా అని ప్రశ్నించగా శ్రీ జ్యోతిబాసు ఇలా చెప్పారు.

"అది నాకు తెలియదు. అయితే నక్సల్ బారి ఉద్యమంతో మాత్రం సి.ఐ.ఎ.కు సంబంధం ఉన్నట్టు సమాచారం లభించినది".

కాంగ్రెస్ పార్టీకి ఎస్. కె. డే రాజీనామా

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 యు.ఎన్.ఐ

అఖిలభారత పంచాయత్ పరిషత్‌కు ఇటీవలనే అధ్యక్షుడుగా ఎన్నికైన కేంద్రపరిమాజాభివృద్ధి శాఖామాజీమంత్రి శ్రీ ఎస్. కె. డే కాంగ్రెస్‌పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

పార్టీలతో నిమిత్తంలేకుండాపూర్తిగా అనధికారసంస్థగా ఉన్న పరిషత్ ప్రయోజనాత్మకంగా పనిచేయడం అసాధ్యమని సామాన్య పౌరుని హోదాలో అన్యుడుగాఉండడంపై నేనుధారపడిఉన్నట్టు భావించాననీ, అందువల్ల ఏ పార్టీలోటి తనకు సంబంధంలేకుండా చేసుకోవడానికే రాజీనామా చేస్తున్నానని ఆయన చెప్పారు.

స్థానికాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు ప్రజలచొరవతీసుకుని ముందంజ వేసేట్టు చేయడానికే జీవితాన్ని అంకితం చేయ నిశ్చయించుకున్నానని ఆ రాజీనామాపత్రం పంపిన అనంతరం ఆయన నిన్న చెప్పారు. ప్రజలేక్షణక్ చొరవతీసుకుని పనిచేస్తే పార్టీ రాజకీయాలతో పంచాయతీ సంస్థలకు ప్రమేయం లేకుండా పోతుంది. నేను ప్రజాస్వామ్య వ్యవస్థ చక్కని పరిస్థితిలో పడడానికి అత్రయోజనాలే కారణమని ఆయన అన్నారు.

చైనా పాకిస్తాన్‌లతో స్నేహసంబంధాలే మన అభిమతం

కలకత్తా భహిరంగసభలో ప్రధాని వివరణ

కలకత్తా, డిసెంబర్ 23 (పిటిఐ)

చైనా, పాకిస్తాన్‌లతో సంబంధాలు మెరుగుపరచుకోవాలనే భారతదేశం ఆతృతతో ఉన్నదని ప్రధాని ఇందిరా గాంధీ నేడిక్కడ అన్నారు. అయితే అది జాతీయ గౌరవానికి, శ్రేయస్సుకు భంగకరమైన రీతిలో మాత్రం కాదని ప్రధాని అన్నారు.

పి. సి. సి. అధ్యక్షుడైన పెద్దిరెడ్డి గ్రౌండ్‌లో పర్వాపైన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రధాని పై విధంగా అన్నారు.

శాశ్వత శత్రువులను కలిగి ఉండడం ఏ దేశానికీ క్షేమకరం కాదని, అయితే స్నేహపూర్వక సంబంధాలులేని దేశాలతో సంబంధాలను, స్నేహ వైఖరిని సంబంధాలను, స్నేహ వైఖరిని పెంపొందించుకోవడానికైనా ఏ జాతి తనప్రయోజనాలను బలిచేయజాలదని ప్రధాని అన్నారు.

జీరా, తదితర ప్రాంతాలలో నేడు నీటి సరఫరా బంద్

సికిందరాబాద్, డిసెంబర్ 23

అల్డీకాపుల్ వద్ద పైప్‌లైను జంక్షన్ పనిజరుగుతున్నందువల్ల రేపు ఉదయం 6 నుండి సాయంత్రం 6 దాకా పాత్ బజార్, జీరాలో కొంతభాగం, నల్లగుట్ట, సత్యనారాయణపురం, గాంధీ ఆస్పత్రి, ఘాస్‌మండి ప్రాంతాలలో మామూలు నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుంది. పై ప్రాంతాలలో సర్వత్రే నీటినిరోధత దృష్ట్యాముందే నీరు నింపుకొని పెట్టుకోవాలని మునిసిపల్ కార్పొరేషన్ సికిందరాబాద్ డివిజన్ అడిషనల్ సిటీయింజనీరు ఇవాళ జారీ చేసిన పత్రికా ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

ఆయుధాలు చేపట్టి పోరాడే జాతికి విజయం తథ్యం

వియత్నామ్ యుద్ధసారాంశంపై జనరల్ గియాప్ ప్రకటన

హనోయ్, డిసెంబర్ 23. (రాయిటర్)

ఆయుధాలు చేపట్టి వీరసంకల్పంతో పోరాడితే ఎంతటి శక్తిమంతమైన దురాక్రమణదారునైనా ఒక జాతి ఓడించగలదని వియత్నామ్ యుద్ధం నిరూపించినదని ఉత్తరవియత్నామ్ రక్షణ మంత్రి జనరల్ వో నుయెన్ గియాప్ అన్నారు.

పోరాటరంగంలో అమెరికా విఫలం కావడం, వియత్నామ్ ప్రజలు విజయం సాధించడంవల్ల ఒక విషయం రుజువవుతున్నది. అదేమంటే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకోసం ఆయుధాలు చేపట్టి వీరసంకల్పంతో యుద్ధానికినిమయ తమదే జాతి ఎటువంటి దురాక్రమణదారునైనా ఓడించగలుగుతుందనేదే! అయితే యుద్ధం తంత్రంకూడా తెలిసిఉండాలి. అప్పుడు అమెరికా సామ్రాజ్యవాదిని నైతికంగా ఓడించవచ్చునని నైతిక దినోత్సవ సందర్భంలో మొన్న హనోయ్‌లో ప్రసంగిస్తూ అయన చెప్పారు.

అమెరికా బాంబులవర్షం కురిపించడంవల్ల దేశ ఆర్థికవ్యవస్థకాని, రక్షణ పాటవంకాని దెబ్బతినలేదు. అత్యధ్వంసం చేసినప్పటికీ వియత్నామ్ కమ్యూనిస్టులు పోరాడుతూనే ఉంటారనికూడా ఆయన ప్రకటించారు.

నక్సల్‌బారి వర్గంపై చర్యకు బెంగాల్ ప్రభుత్వ యోచన

కలకత్తా, డిసెంబర్ 23 (యుఎన్ఐ)

నక్సల్ బారి వాదులపై శిక్షాస్మృతి క్రింద చర్యలు గైకొనే అవకాశాలగురించి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

తీవ్రవాదుల కార్యకలాపాలను ఒక కంట కనిపెట్టి ఉండాలని సూచిస్తూ కేంద్రహోమ్ మంత్రిత్వ శాఖ పంపిన సర్క్యులర్‌ను పురస్కరించుకొని నక్సల్ బారి వాదుల విప్లవ ప్రలోభాలను అరికట్టే మార్గాలను రాష్ట్రం పరిశీలిస్తున్నది.

200 విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ స్కాలర్ షిప్పులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23

వివిధ సౌకర్యముల పాఠశాలలో చదువుకొనే విద్యార్థులకు 1962వ సంవత్సరానికి గాను విద్యాప్రావీణ్యాన్ని బట్టి స్కాలర్ షిప్పులు ఇచ్చేనిమిత్తం కేంద్ర విద్యామంత్రిత్వశాఖ 200 మంది అభ్యర్థులను ఎన్నిక చేసింది. వీరిలో షెడ్యూల్డు కులాలకు చెందిన సంగ్రహ అభ్యర్థులు, షెడ్యూల్డు తరగతులకు చెందిన మరో ముగ్గురు అభ్యర్థులు కూడా ఉన్నారు. ఇలా ఎన్నికయిన వారిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కుమ్మమూరు శ్రీధర్, గుత్తా సుశీల్ కూడా ఉన్నారు.

ఎ.జి. ఆఫీసు ఘెరావ్ కేసు ఉపసంహరణకు అనుమతి నిరాకరణ

త్రివేండ్రం, డిసెంబర్ 23 (పి. టి. ఐ)

గత ఆగస్టు 21న అకౌంటెంట్ జనరల్ ఆఫీసులో జరిగిన "ఘెరావ్" సంఘటన సందర్భంలో దాఖలైన కేసు ఉపసంహరణకై పబ్లిక్ ప్రాసిక్యూటర్ దరఖాస్తును త్రివేండ్రం సబ్ మేజిస్ట్రేట్ నేడు త్రోసిపుచ్చారు.

చట్టంప్రకారం కేసు విచారణ జరగవలసిందేనని ఆయన అన్నారు.

కేసు వచ్చేనెల 10కి వాయిదా పడినది.

స్థానిక పరిపాలనా ఉపసంఘం సమావేశం

హైదరాబాద్, డిసెంబర్ 23

స్థానిక పరిపాలనా, ప్రజారోగ్య వివరాలకు సంబంధించిన ఉపసంఘం సమావేశం, హైద్రాబాద్ కార్పొరేషన్ భవనాలలోని కమిటీ గదిలో డిసెంబర్ 27వ తేదీసాయంత్రం 4 గంటలకు జరుగుతుంది.

సబ్ రిజినేటు లెజిస్లేషన్ కమిటీ సమావేశం

హైదరాబాద్ డిసెంబర్ 23

సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ సమావేశాలు వచ్చేనెల 2వ తేదీన సాయంత్రం 3 గంటలకూ, జనవరి 9వ తేదీన ఉదయం 11 గంటలకు హైదరాబాదు శాసన సభా భవనాలలోని కమిటీ గదిలో జరుగుతాయి.

బెనారస్ యూనివర్సిటీ సంఘటనలు:

గజేంద్రగడ్కర్ అధ్యక్షతన దర్యాప్తుసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 (పి.టి.ఐ)

బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఇటీవలి సంఘటనలు, అలజడి విద్యార్థులఆందోళనోద్యమ పరిస్థితులపై దర్యాప్తు జరిపే నిమిత్తం మాజీప్రధాన న్యాయమూర్తి డాక్టర్ పి.బి.గజేంద్రగడ్కర్ అధ్యక్షతన ఒక కమిటీని ఆ యూనివర్సిటీ విజిటర్ హోదాలో రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నియమించారు.

నలుగురు సభ్యులతో కూడిన ఈ కమిటీ అధ్యక్షుడు కాక, మరో న్యాయమూర్తి ప్రస్తుతం పదవిలో ఉన్న ఇద్దరును ప్రత్యేక విద్యా పేక్షకులు ఉన్నారు. "పరిస్థితిని చక్కబరచడానికి ఆ విశ్వవిద్యాలయంలో క్రమశిక్షణ శాంతిభద్రతలను పెంపొందించడానికి" తగుచర్యలను సిఫార్సు చేయవలసినది ఈ కమిటీని కోరారు.

బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వి.ఎస్. దేశాయ్, భారత సింహళం అంతర్ విశ్వవిద్యాలయ మండలి అధ్యక్షుడైన ప్రొఫెసర్ ఎస్. కె. బోసీ, రాజస్థాన్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సెలర్ శ్రీ కె. సి. పెంథాల్ ఈ కమిటీలో సభ్యులు.

కమిటీ నియామకం గురించి కేంద్ర విద్యామంత్రి శ్రీ త్రిగుణసేన్ నేడు రాజ్యసభలో ప్రకటించారు. ఆ విశ్వవిద్యాలయ అధికార వర్గం వారు స్వయంగా కమిటీని నియమించేట్టుగా చేయడానికి తాను జరిపిన యత్నాలు ఫలించలేదని విద్యామంత్రి వివరించారు.

కేంద్ర ప్రభుత్వంలో సంప్రదించి దర్యాప్తు సంఘాన్ని నియమించవలసి ఉంటుందన్న విషయాన్ని విశ్వవిద్యాలయ కార్యనిర్వాహక వర్గానికి తెలియచేసినప్పటికీ వారు వాగ్దానాన్ని నైతికపరమైన హామీగా పరిగణించారని డాక్టర్ ఎ. సి. జోషి నిలబెట్టుకోలేదని మంత్రి ప్రకటించారు.

దాదాపు ఇరవై మంది డాక్టర్ జోషిని తొలగించాలన్న శ్రీయుతులు భూపేశ్ గుప్త, రాజ్ నారాయణ్‌ల సూచనను మంత్రి నిరాకరించారు.

రావల్పిండిలో జమాతే ఉలేమా కార్యకర్తలతో పోలీసులు ఘర్షణ

రావల్పిండి డిసెంబర్ 23 (రాయిటర్)

ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా పాకిస్తాన్ రాజధాని నగరంలో ముస్లాలు ఖాళీలు ఉలేమాలు విద్యార్థులు జరిపిన ఊరేగింపును చెదరగొట్టడానికి పోలీసులు రాష్ట్రవాయువు ప్రయోగించారు.

రాష్ట్రవాయువు ప్రయోగించిన పోలీసులపై ఇస్లామ్ మత ప్రచారకులు విద్యార్థులు కలబడ్డారు, పోలీసులతో వారు మూడు గంటలసేపు పోరాడారు.

జమాతే ఉలేమా ఇస్లామ్ పాకిస్తాన్ అధ్యక్షుడు మరి సంస్థలను పాటించాలని అందరు రేయాలని ఆందోళన చేస్తున్నది, ఉద్యోగంలో చేరిన విద్యార్థులు రాళ్ళు విసిరారు. బస్సులకు భవనాలకు నష్టం కలిగించారు.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ వ్యతిరేక నినాదాలు చేశారు.

తాండూరులో ఆర్యసమాజం బహిరంగసభ

తాండూరు, డిసెంబర్ 23

ఈనెల 25వ తేదీ బుధవారం రాత్రి 8 గంటలకు గాంధీచౌక్ వద్ద ఆర్యసమాజం ఆధ్వర్యాన బహిరంగసభ జరుగుతుంది. పార్లమెంటు సభ్యుడు శ్రీ ప్రభాకర్ శాస్త్రి శ్రీ వందేమాతరం రామచంద్రరావు ప్రసంగిస్తారు. శ్రీ కాశీరాం వీరయ్యగుప్త అధ్యక్షత వహిస్తారు.

నేడే చూడండి! నేడే చూడండి!!
పద్మినీ ప్రొడక్షన్స్ వారి
రాము
AVM PRODUCTIONS
రచనతో A.C. తిరుమలాచార్యులు సంచాలకుడు M. V. సుబ్బారావు
ఎన్. టి. రామారావు జమున రేలంగి ఎస్. వి. రంగారావు గీతాంజలి, పద్మనాభం
రీగల్-ఖైరతాబాద్
రోజూ 3 ఆటలు 3-00, 6-30, 9-30

అత్యద్భుతమైన వినోదాత్మక చిత్రం తప్పక చూడండి
ఎ. జి. ఎన్. ప్రొడక్షన్స్ సమర్పించు
భయంకర బడాబోర్
నటీనటులు: జయశంకర్, నగేశ్, మనోరమ, వాణిశ్రీ, విజయలలిత
సాగర్-హైదరాబాద్
అలంకార్-సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

నేడే చూడండి! నేడే చూడండి!!
పెద్దల పగతోటి వయసులో గజదొంగగా కడకు మతిచలించిన అమాయకుని అద్భుత సాహసోపేత జీవిత(ది)—చిత్రం
ధీనిధియే సమర్పించు కరుణశ్రీస్ వారి
విచిత్రసోదరులు
దర్శకులు: పి. శంకర్, మాటలు: పాలగుమ్మి పద్మరాజు
శ్రీకృష్ణ విజయం
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
దీపక్-హైదరాబాద్
రాజేశ్వర్-సికింద్రాబాద్
రామా-వరంగల్

విజయవంతమైన 9వ సంయుక్త వారం
నేడే చూడండి!
నిండుసంసారం
అశోక్ హైదరాబాద్
చిత్రాంజలి సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు 2-15, 6-00: 9-30
లక్ష్మి వరంగల్
అశోక్ నిజామాబాద్
సుందర్ ఖమ్మంపెట్టు
—దివ్యదీప్తి